నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం డిసెంబర్ 22, 2024
www.navatelangana.com



దివ్యాంగుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వరంగల్

నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం, వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోవిందరాజుల గుట్ట వద్ద కమిటీ జనరల్ బాడీ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సంఘం ద్వారా ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలు గూర్చి చర్చించిన అనంతరం సంఘ వ్యవస్థాపకులు అంబటి రాజేందర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈకమిటీలో జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి గై.సతీష్ కోశాధికారి బత్తిని రాజు, ఉపాధ్యక్షులు సిరిపురపు రాజేశ్వర్, అడ్లూరి వాణి, సహాయ కార్యదర్శులు రచ్చ శ్రీధర్, ధీకొండ సాయిరాం, మహిళా కార్యదర్శిలు సంగీ సునీత, ఆడెపు స్వప్న, ప్రచార కార్యదర్శులు అబ్దుల్ షబ్బీర్, నీలం రాజ, ముఖ్య సలహాదారులు గోపరాజు, యాదయ్య, ఊరుగొండ అశోక్, కార్యవర్గ సభ్యులు చెన్నూరి మహేష్, పొరండ్ల సంపత్, బోడకుంట్ల విజయ్, సత్యనారాయణ, ఎండీ.సాదిక్, వీరమల్లు విజయ్‌రాజ్, పుప్పాల రమేష్, కూతాటి అనిత, కలకోట్ల వంశీ, రావుల రజిని, వేల్పుల ప్రభాకర్, రవళిలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించి భవిష్యత్తులో ఏమేమి కార్యక్రమాలు చేయాలో వాటి రూపకల్పన చేసుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి మాట్లాడుతూ కమిటీ అందరూ చురుగ్గా పనిచేయాలని అదేవిధంగా జిల్లాలో ఏవికలాంగులకు ఏ సమస్య వచ్చినా వారికి అండగా ఉండి సహాయసహకారాలు అందించుటలో ముందుండాలన్నారు. అదేవిధంగా రాబోయే-2025 నూతన సంవత్సర క్యాలెండర్ గురించి చర్చించుకున్నారు.

బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసమే ప్రజా ప్రభుత్వం

సోషల్ మీడియా మండల ఇన్‌ఛార్జ్ కట్టా శ్రీనివాస్

నవతెలంగాణ - పర్వతగిరి



బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసమే ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇన్‌ఛార్జ్ కట్టా శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో పొందుపర్చిన ఆరు హామీలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. భూమి లేని నిరుపేదలకు రూ.12వేలు అందిస్తుందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ కింద రూ.2 లక్షలను అర్హులైన ప్రతీ ఒక్కరికీ అమలుచేసి ఆదుకుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా బడుగు, బలహీనవర్గాలకు చెందిన అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందని చెప్పారు. చెప్పారు. అలాగే చేయూత పథకం కింద నిరుపేదలకు రూ.12వేల పథకాన్ని త్వరలో అమలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి శాసన సభలో ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని చెప్పారు. అలాగే రైతు భరోసాను కూడా త్వరలో అందజేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ నిరంతరం రాష్ట్ర ప్రజల నీరాజనాలు అందుకుంటున్న ఏకైక ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని ఆయన కొనియాడారు.

పాఠశాలలను సందర్శించిన సెక్టోరల్ ఆఫీసర్

నవతెలంగాణ-చెన్నారావుపేట



పాఠశాలల్లో ప్రతినెల మూడవ శనివారం జరిగే పేరెంట్ టీచర్ మీటింగ్స్‌ను జిల్లా సెక్టోరియల్ అధికారి సుభాష్ సందర్శించారు. శనివారం మండలంలోని చెన్నారావుపేట, అక్కల్‌చెడ, ఉప్పరపల్లి పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల విషయంలో బాధ్యతాయుతంగా ఉండి పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులు పాఠశాల నుండి ఇంటికి వెళ్ళాక సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు చూసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో చెన్నారావుపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మానుపాటి పాపమ్మ, ఉపాధ్యాయులు కిషోర్, ఉమాదేవి, రవి, రజిని, సునీల్, రాజశేఖర్, అక్కల్‌చెడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజేందర్, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పారుపాటి సుధాకర్ రెడ్డి,రమేష్, వేద ప్రకాష్, సత్య పూర్ణిమ, ఆరాధనలు, తల్లిదండ్రులు చిరుతం రాజు, వనపర్తి కళ్యాణి, మైనం మహేందర్‌లు పాల్గొన్నారు.

పండ్ల మార్కెట్ హమాలీల కూలి రేట్లు పెంచాలి

యాజమాన్యానికి యూనియన్ నాయకుల వినతి




నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని లక్ష్మీపురం పండ్ల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని హమాలీ యూనియన్ నాయకులు కోరారు. ఈమేరకు శనివారం యూనియన్ నాయకులు పండ్ల మార్కెట్ యజమాన్య అసోసియేషన్ అధ్యక్షుడు వెల్ది సాంబయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా యూనియన్ గౌరవధ్యక్షుడు భోగి సురేష్, మర్రి శ్రీనివాస్ లు మాట్లాడుతూ కార్మికులు యాజమాన్యం మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం హమాలీల కూలి రేట్లు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచాలన్నారు. గతంలో చేసుకున్న అగ్రిమెంట్ ఈనెల 30తో ముగుస్తున్నందున హమాలీ కార్మికులకు నూతన కూలి రేట్లు పెంచాలన్నారు. లేనియెడల గడువు ముగిశాక ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యజమాన్యం నాయకులు సూర్యనారాయణరెడ్డి, చేరాలు, శ్రీను, రాజు యూనియన్ అధ్యక్షుడు రాజయ్య, ప్రభాకర్, రాము, సత్యం, రాజేశ్వరరావు, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సఖి సెంటర్ సేవలపై అవగాహన

నవతెలంగాణ-వర్ధన్నపేట



సఖి సెంటర్ బాలికల హక్కులు, చట్టాలపై ల్యాబర్తి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మహిళా సంఘ సభ్యులతో తో పాటు బాలికలకు పాఠశాలలో వరంగల్ సఖి సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు సఖి సెంటర్ నిర్వాహకులు తిరుమల, స్వప్నలు మహిళలు పిల్లలతో సఖి సెంటర్ ద్వారా బాధిత మహిళలకు పిల్లలకు అందించే సేవలు వివరించారు. మహిళల, బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్, పోలీస్ సహాయంతో పాటు న్యాయ సహాయం, వైద్య సహాయం, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర పరిస్థితులలో బయటకు రాలేని మహిళలు మహిళా హెల్ప్ లైన్ 181 కి కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలపై, డ్రాపౌట్ పిల్లల సమస్యలు, కుటుంబంలో గాని పాఠశాలల్లో గాని అసభ్యకరమైన హింసలకు ఏమైనా గురైనట్లయితే గనుక చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి వారి సమస్యను తెలుపాలన్నారు ఈ కార్యక్రమంలో విహెచ్ఏ కవిత, సంఘ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్, బాలకిషన్, విద్యార్థులు సిబ్బంది సఖి సిబ్బంది తిరుమల, స్వప్న కేస్ వర్కర్‌లు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-వరంగల్



ఈనెల 28, 29,30వ తేదీల్లో నల్గొండ పట్టణంలో నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. శనివారం వరంగల్ ఎంఆర్‌సీ భవన్‌లో వరంగల్, ఖిలావరంగల్ మండల శాఖల ఆధ్వర్యంలో మహాసభలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జి.అశోక్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్, పి. కుమారస్వామి, వరంగల్, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు డి.రవీందర్, రామరాజు, మండల ప్రధాన కార్యదర్శులు బి.శ్రీనివాస్, వి.నరసింహరావు, కార్యదర్శి, హరిప్రసాద్, పాధ్యాయులు పాల్గొన్నారు.

ఏడాదిలోనే గణనీయమైన అభివృద్ధి..

మున్సిపాల్టీలకు రూ.70 కోట్లు

విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ ఏడాదిలోనే గణనీయమైన అభివృద్ధి చేయడం జరిగిందని డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్ తెలిపారు. ఎమ్మెల్యేగా ఏడాది పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ఈఏడాది ప్రజాపాలన ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఒక్క ఏడాదిలోనే రూ.134 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మరో రూ.205 కోట్ల నిధులు రానున్నాయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద డోర్నకల్ నియోజకవర్గంలో ఇప్పటికే రూ.14 కోట్లు ఖర్చు చేయగా, మరో రూ.10 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈనిధులతో గ్రామాల్లో సైడ్ డ్రైన్స్, సీసీ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు రూ.10 కోట్లలో రూ.2 కోట్లు అమ్మ ఆదర్శ పాఠశాలలకు, రూ.1.5 కోట్లు తాగునీటి ఎద్దడి నివారణకు, రూ.6.5 కోట్లు గ్రామీణాభివృద్ధికి వినియోగించడం జరిగిందన్నారు.

రూ.15 కోట్లతో మూడు రోడ్లు

డోర్నకల్ నియోజకవర్గంలో మూడు ప్రధాన రోడ్లకు రూ.15 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. పెద్దముప్పారం-సూర్యాపేట వయా కుక్కడం, బలపాల-చిల్కోడు, చిల్లకల్ రోడ్ల నిర్మాణానికి ఈనిధులు మంజూరయ్యాయన్నారు. ఈప్రధాన రోడ్ల నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ ప్రజలకు ప్రయాణం మరింత సులభతరమవుతుందన్నారు.

ఎస్సీ కాలనీల అభివృద్ధికి రూ.15 కోట్లు

ఎస్సీ కాలనీలలో సైడ్ డ్రైన్స్, సీసీ రోడ్ల నిర్మాణానికి



రూ.15 కోట్లు మంజూరయ్యాయని, ఈపనులు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. ఎస్సీ కాలనీలలో అభివృద్ధే పరమావధిగా నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

మున్సిపాల్టీలకు రూ.70 కోట్లు

డోర్నకల్, మరిపెడ మున్సిపాల్టీలకు రూ.70 కోట్ల నిధులు మంజూరైనట్లు విప్ వివరించారు. ఇందులో డోర్నకల్‌కు రూ.35 కోట్లు, మరిపెడకు రూ.35 కోట్లు వచ్చాయన్నారు. ఇందులో రూ.25 కోట్ల చొప్పున 'అమృత్' పథకం కింద వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద ఇప్పటికే మరో రూ.10 కోట్ల నిధులు వచ్చి వున్నాయన్నారు.

సర్కార్‌కు ప్రతిపాదనలు

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో డోర్నకల్ నియోజకవర్గం కాకవికలమైందన్నారు. రోడ్లు, పంటలు, చెరువులు, కుంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ఈక్రమంలో రోడ్ల మరమ్మతుల కోసం ఇప్పటికే రూ.55 కోట్ల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు వివరించారు. నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధి కోసం రూ.150 కోట్ల ప్రతిపాదనలను సర్కార్‌కు సమర్పించామన్నారు. ఈ నిధులు రాగానే మౌళిక వసతుల కల్పనకు వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

ఏఎన్ఎంలను రాతపరీక్ష లేకుండా రెగ్యూలర్ చేయాలి



ఎంజీఎం కూడలిలో రాస్తారోకో

నవతెలంగాణ-వరంగల్

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం, ఈసీఏఎన్ఎం, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎం, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎం, హెచ్‌ఆర్‌డీ ఏఎన్ఎం ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండా యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్‌లోని ఎంజీఎం కూడలిలో రాస్తారోకో చేశారు. ఈరాస్తా రోకో వలన భారీగా వాహనాలు స్తంభించాయి. ఈ సందర్భంగా తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు 25 ఏళ్ల నుండి రెగ్యులర్ కాకుండా, కనీస వేతనాలు అందక, ఇతర చట్టబద్ధ సౌకర్యాలు పొందకుండా దుర్భర జీవితాలను గడుపుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా బతుకులు మారకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. గత 25 ఏళ్ల సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు, నిరవధిక సమ్మెలు చేసినా ప్రభుత్వాలు నేటికీ రెగ్యులర్ చేయకపోవడం వలన రోడ్ ఎక్కాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన చెందారు. కాంట్రాక్టు ఏఎన్ఎంలందరు గతంలో రాత పరీక్ష రాసి మెరిట్ ప్రాతిపదికన రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పద్ధతిలో నియమించబడి 25 ఏళ్లుగా పనిచేస్తున్న వారికి మళ్లీ రాత పరీక్ష రాయాలని చెప్పడం అత్యంత దుర్మార్గమని, ప్రభుత్వం వెంటనే పునరాలోచించి రాత పరీక్షను వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు గతంలో సమ్మె చేసిన సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పడిందని, ఆ కమిటీ ఎటూ తేల్చకుండానే ఈనెల 29న రాత పరీక్ష తేదీని ప్రకటించడం వలన రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు రోడ్డు ఎక్కారని, వీరందరూ తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి వెంటనే రాత పరీక్షను తాత్కాలికంగానైనా వాయిదా వేసి ఏఎన్ఎంలతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. లేనిఎడల హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో నిరవధిక సమ్మెకు తేదీని ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు నర్మదా, సరోజ చంద్రకళ, ప్రభావతి, సాంబలక్ష్మి, మంజుల, పుష్పలత, విజయ, కవిత, భాగ్యలక్ష్మి, అనిత, రోజి తదితరులు పాల్గొన్నారు.



బోనమెత్తిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

16వ రోజు సమ్మెలో వినూత్న నిరసన

నవతెలంగాణ-సంగెం

ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ 16వ రోజు సమ్మెలో భాగంగా శనివారం పోచమ్మకు బోనం ఎత్తి వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని పోచమ్మకు బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వచనంతో సీఎం రేవంత్ రెడ్డి తమకు ఇచ్చిన మాట గుర్తుకు వచ్చే విధంగా, అతి త్వరగా సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎండీ.షఫీ, వరంగల్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీధర్ ఆధ్వర్యంలో పీటీఐ రాజు అమ్మవారి వేశంలో నాట్యమాడుతూ, మహిళా ఉద్యోగులు బోనాలతో ర్యాలీగా వెళ్లి బోనాలు సమర్పించి నిరసన తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు రాజు, బాలయ్య, జ్యోతి, మనోజ, రాధిక, మొగిలిచెర్ల శ్రీనివాస్, పబ్బు రాజు, హిమసాగర్, రాజ్ కుమార్, సుబాష్, అర్చన, శ్రావణి, కరుణ తదితర 600 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం కింద మాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో శనివారం పర్వతగిరి మండలానికి చెందిన రైతుల రుణమాఫీ కాని జాబితాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ ఎమ్మెల్యేకు అందజేశారు. బ్యాంకులవారిగా ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే



మాట్లాడారు. పర్వతగిరి మండల కేంద్రంలోని పలు బ్యాంకుల్లో కొంతమంది రైతులకు రుణమాఫీ రాలేదని రైతులు ఆందోళన చెందొద్దని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. కొన్ని సాంకేతిక లోపం వల్ల రుణమాఫీ కాలేదని, ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యే విధంగా సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి రుణమాఫీకి కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల రైతులకు బ్యాంకులో రుణమాఫీ అయ్యే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, నాయకులు మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో తల్లిదండ్రుల కలలను నెరవేర్చండి

బిట్స్ కళాశాలలో పట్టభద్రుల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -నర్సంపేట

పట్టుదలతో చదివి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటూ తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని నర్సంపేట వైద్య కళాశాల సూపరిటెండెంట్ డాక్టర్ బి.కిషన్, టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హాలు అన్నారు. శనివారం బాలాజీ విద్యాసంస్థల ఆవరణంలో పట్టబద్రుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యయనం చేస్తూ పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. ఐటీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సంపత్, ఫార్మసీ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ వి.నారాయణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భాను రేఖ, ఏవో ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి

ఎసీరెడ్డినగర్‌లో ఇంటింటా సర్వే

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా ఉచిత బస్సు మాత్రమే అమలు చేస్తుందని మిగతా ఐదు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం ఐద్వా ఆధ్వర్యంలో శివనగర్ ఎసీరెడ్డినగర్‌లో ఆరు గ్యారంటీల అమలుపై ఇంటింటా సర్వే నిర్వహించగా పలువురు మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు ఐద్వా దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు భవాని అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ రూ.2500, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు పథకాలు సంవత్సరం దాటిన అమలు కాలేదన్నారు. రూ.500లకే గ్యాస్ పథకం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు పోరాటాలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి మహిళలపై తీవ్రమైన భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మహిళలపై దాడులు, అత్యాచారాలు, హింస తీవ్ర భయాందోళన కలిగిస్తుందన్నారు. ప్రధాని ఒక వైపు భేటీ బచావో బేటి పడావో అని చెబుతూ ఆచరణలో అనేక సంఘటనలలో నేరస్తులకు కొమ్ముకాస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లను అర్హులైన వారందరికీ ఇస్తామని ప్రకటించింది కాని ఇంటి స్థలం లేని వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. భర్తలేని, ఒంటరి మహిళలు నూటికి 33 శాతం మంది ఉన్నారని ముందుగా వారికి ఇండ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఒంటరి మహిళలకు, వితంతువులకు రూ.4వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ షాపుల్లో బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు అనిత, లక్ష్మక్క, నీలమ్మ, శ్రీరాములు, దివ్య, అరుణ, తాళ్లపల్లి చంద్రకళ, వజ్రమ్మలు పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఖానాపురం



ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రానికి చెందిన పెద్దమ్మగడ్డ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం పల్లెపు సాంబయ్య (55) వృత్తిరీత్యా వ్యవసాయం చేసుకునేవారు. శుక్రవారం సాయంత్రం చేపల వేటకై కచ్చు వలతో బయలుదేరి, తన వ్యవసాయ భూమి సమీపంలో ఉన్న రాజు బావిలో కచ్చు వల వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడిపోయినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో తెల్లవారుజామున గ్రామంలో వెతుకుతుండగా బావి సమీపంలో దుస్తులు ఉన్నట్లు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బావి వద్దకు చేరుకొని తాడుకు కొక్కేండ్లు కట్టి బావిలో వెతుకుతున్న క్రమంలో మృతదేహం లభించినట్లు తెలిపారు. పోలీసులు పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

వసతి గృహాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలి

నవతెలంగాణ -నర్సంపేట



నర్సంపేట డివిజన్ లోని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, అధ్యక్షులు శనిగరం రాజేందర్ ప్రసాద్‌లు కోరారు. ఎబీఎస్ఎఫ్, స్వేరోస్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యం శాఖ అధికారి సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు.

బెల్లం, పట్టిక పట్టివేత

నలుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ - నెక్కొండ

గుడుంబా తయారీ కోసం అక్రమంగా రైలు ద్వారా తరలిస్తున్న నల్ల బెల్లం, పటికను నెక్కొండ పోలీసులు, వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. శనివారం ఉదయం సమాచారం మేరకు నెక్కొండ రైల్వే స్టేషన్ వద్ద అక్రమంగా 1080 కిలోల నల్లబెల్లం, 200 కిలోల పట్టికను నలుగురు వ్యక్తులు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై మహేందర్ చెప్పారు. నెక్కొండ మండలం నక్కలగుట్ట తండాకు చెందిన కొర్ర శ్రీను , కొర్ర మాలు, ఆంగోతు లాలి, కొర్ర భద్రమ్మ అనువారు అక్రమంగా రవాణా చేస్తుండగా వారివద్ద వద్ద నల్ల బెల్లం, పటికలను స్వాధీన పరుచుకుని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ తాళ్లపల్లి స్వామి గౌడ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రస్తుత కాలంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని శివాని కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ తాళ్లపల్లి స్వామిగౌడ్ అన్నారు. భీమారం ప్రైవేట్ గార్డెన్స్‌లో శివాని జూనియర్ కళాశాలల ఫేర్వెల్ పార్టీ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ ఆర్‌పి.పట్నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సినిమా మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పి పట్నాయక్ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు రాబోయే జాతీయస్థాయి పోటీ పరీక్షలపై అవగాహన,ఒత్తిడికి గురికాకుండా ఎలా సన్నద్ధం కావాలో సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ తాళ్లపల్లిస్వామిగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాల సాధనలో ఎన్నిసార్లు విఫలమైనా మరోసారి ప్రయత్నించు,అప్పుడు అంతిమ లక్ష్యం చేరుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సురేందర్ రెడ్డి చంద్రమోహన్ గౌడ్,రాజ్ కుమార్,రమేష్, మురళీధర్,సంతోష్ రెడ్డి,సురేష్,తల్లిదండ్రులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

పదవుల కన్నా ప్రజల శ్రేయస్సు ముఖ్యం

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-నడికూడ

పదవుల కన్నా ప్రజల శ్రేయస్సే ముఖ్యమని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్‌ఆర్‌గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని సంగెం,గీసుకొండ మండలాల్లో వస్త్ర పరిశ్రమ ఏర్పడుతున్న కంపెనీలలో కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలందరికీ ఉపాధి కల్పిస్తానని గతంలో ఇచ్చిన హామీ మేరకు నిరుపేద మహిళలకు శిక్షణ ఇప్పించి కుట్టు మిషన్లను అందించడం జరిగిందని అందుకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మీకు ఇచ్చిన కుట్టు మిషన్లు మీ కుటుంబాన్ని ఆర్థికంగా, ఆసరాగా ఉండేలా సద్వినియం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డిలను కుట్టుమిషన్ పొందిన మహిళలు స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్‌బాబు, పరకాల, నడికూడ, దామెర మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, కుట్టుమిషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

24న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువ కులకు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 24న వరంగల్ ములుగు రోడ్డు వద్ద ఉన్న ఐటీఐ ప్రాంగణంలోని ఉపాధి కల్పన కార్యాల యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు హన్మకొండ జిల్లా ఉపాధి కల్పన అధి కారి ఎం మల్లయ్య తెలిపారు. మెడ్ ప్లస్ కంపెనీలో ఫార్మసిస్ట్, సీఎస్‌ఏ, జూనియర్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెం ట్ ఉద్యోగాల భర్తీ కోసం ఇంటర్వ్యూ లు జరుగుతాయని తెలిపారు. ఫార్మసీ, టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివి 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు.

24న ఉదయం 11జరుగు జాబ్ మే ళాకు హాజరు కావాలని మరిన్ని వివరాలకు 78933 94393 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

సబ్ జైలులో ఖైదీలకు ఉచిత వైద్యశిబిరం



నవతెలంగాణ-నడికూడ

పరకాల పట్టణంలోని సబ్ జైలులో ఉచిత వైద్య శిబిరం ను శనివారం నడి కూడా మండలం రాయపర్తి పిహెచ్‌సి డాక్టర్ కొక్కొండ దివ్య ఆధ్వర్యంలో ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు. ఈ మెడికల్ క్యాంపు స్థానిక సబ్ జైలు సూపర్డెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు బ్లడ్ టెస్టలు, డయాభెటీస్, కోలేస్ట్రాల్ , కంప్లీట్ బ్లడ్ పిక్చర్ టెస్ట్ లు చేసినట్లు డాక్టర్‌దివ్య తెలిపారు. ఇలాంటి క్యాంపు ఖైదీలకు తరచు నిర్వహిస్తామని డాక్టర్ దివ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషన్ సంపత్, హెల్త్ అసిస్టెంట్ లు వేణుగోపాల్, విద్యాసాగర్, ఏఎన్‌ఎం సునీత పాల్గొన్నారు.

ధ్యానంతో ఏకాగ్రత : దాస్యం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరల్డ్ మెడిటేషన్ డే సందర్భం గా శనివారం వడ్డేపల్లి బండ్ పై నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం మనిషి జీవితంలో అనేక మార్పులకు దోహదపడుతుందని అన్నా రు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ప్రతీ ఒక్కరి జీవన శైలిలో ధ్యాన ప్రక్రియను భాగం చేసుకోవాలి అన్నారు. యోగ, ధ్యాన ప్రక్రియకు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చింది భారతదేశమే అని వరల్డ్ మెడిటేషన్ డే నిర్వహిస్తున్న నిర్వాహకులకు శుభాకాంక్షలు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ బందానికి ధన్యవాదములు తెలిపారు.

బోనమెత్తిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా కేంద్రం ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ 16వ రోజు సమ్మెలో భాగంగా పోచమ్మకు బోనంఎత్తి మొక్కలు సమర్పించి తమ డిమాండ్లు నెరవేర్చాలని పోచమ్మకు బోనాలు సమర్పించారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వచనముతో సీఎం రేవంత్‌రెడ్డి తమకు ఇచ్చిన మాట గుర్తుకు వచ్చే విధంగా, అతిత్వరగా సమగ్ర శిక్ష ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశ్వారు. ఈ కార్యక్రమం హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎండి.షఫీ, వరంగల్ జిల్లా అధ్యక్షులు డి శ్రీధర్ ఆధ్వర్యంలో పిటిఐ రాజు అమ్మవారి వేషంలో నాట్యమాడుతూ మహిళా ఉద్యోగులు బోనాలతో ర్యాలీగా వెళ్లి బోనాలు సమర్పించారు . కార్యక్రమంలో ఉద్యోగులు రాజు, బాలయ్య, జ్యోతి, మనోజ, రాధిక, మొగిలిచెర్ల శ్రీనివాస్, పబ్బు రాజు, హిమసాగర్, రాజ్ కుమార్ సుబాష్, అర్చన, శ్రావణి, కరుణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి
- కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదల ధర్నా





నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ భూములను రక్షించి భూ కబ్జాదారుల నుండి భూములను కాపాడి ఇండ్లు లేని పేద ప్రజలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, కాజీపేట మండలంలో అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్‌ఇండ్లు పంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట కాజీపేట సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాకు హాజరయ్యారు. ముందుగా ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాజీపేట మండలంలోని అన్ని వార్డులు, గ్రామాల్లో సర్వేలు చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారందరికీ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పట్టణాలలో ఇంటి అద్దెలు విపరీతంగా పెరిగి పేద ప్రజలు కిరాయికి ఉండలేక నానా ఇబ్బందులు పడుతున్నారని పట్టణాల్లో కులాలు మతాల వారీగా అద్దెలు దొరకడం లేదని, ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇల్లు లేనటువంటి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రజలకు పంచాలని, ఈ నగరంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రజలందరికీ 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని లేనిచో రాబోవు కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

సీపీఐ(ఎం) సీనియర్ జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య మాట్లాడుతూ కాజీపేట మండలంలోని ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతుందని మండలంలోని న్యూశాయంపేట ప్రాంతంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అర్హులైన పేదలకు పంచాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో భూములు కోల్పోయిన 42మంది దళితులకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలని కోర్టు తీర్పు చెప్పిన ఆ తీర్పును ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ఇది కోర్టుధిక్కరణ కిందికి వస్తుందన్నారు. లేదంటే పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలను సమీకరించి సీపీఐ(ఎం) పార్టీ పంచి తీరుతుందని అన్నారు. జీవో నెంబర్ 58 ప్రకారం మండలంలోని మడికొండలో ని ఎమ్ ఎమ్ నగర్, న్యూ శాయంపేట సుర్జీత్‌నగర్ వాసులకు పట్టాలు ఇవ్వాలని, 31వ డివిజన్ న్యూ శాయంపేట సర్వే నెంబర్ 579 గల కందుల బండ ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల నుండి కంచెవేసి కాపాడాలన్నారు.

భూమిలేని పేదలకు పంచాలని లేనిచో కాజీపేట మండలంలోని ప్రజలందరిని సమీకరించి మండల సమగ్ర అభివృద్ధి కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓ కు వినతి పత్రం అందించి దరఖాస్తులు సమర్పించారు. ఈ ధర్నాలో పార్టీ జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, కాజీపేట మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, తొట్టె మల్లేశం, సంటి రవి, కలకోటి విమల, మదన్ చారి, కస్తూరి రాజు, కారు ఉపేందర్, దార్న ప్రభాకర్, గజవెల్లి మొగిలి, కట్కూరి రాజు, జంపాల మురళి, పాల్ రాజ్, డి లక్ష్మి, రజిత, భవాని వెంకటేష్, అబ్రహం, రేణుక, జ్యోతి, రాజేశ్వరి, రాజు, తిక్క సాంబయ్య, కొట్టే రజిత, సునీత, ఉమా 200 మంది ప్రజలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్



నవతెలంగాణ-సుబేదారి

డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో నల్గొండ జిల్లాలో జరిగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల ప్రారంభం ఉపాధ్యాయుల మహా ప్రదర్శనతో ప్రారంభమవుతుందని అనంతరం ప్రారంభ సభ నల్గొండ జిల్లా లక్ష్మీ గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఈ సభకు ముఖ్య అతిథులుగా శాసనమండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి , కిరణ్ కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ కె.నాగేశ్వర్ ప్రస్తుత భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి వారికి ఏం జరుగుతుంది అనే అంశంపై సదస్సు జరుగుతుందని, 'విద్యలో రాజ్యాంగ విలువలు' అనే అంశంపై సంపాదకులు కే.శ్రీనివాస్‌చే విద్యా సదస్సు ఉంటుందన్నారు. అనంతరం జాతీయ విద్యా విధానంపై ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి అయితే గోష్ ఆధ్వర్యంలో విద్యాసదస్సు ఉంటుందని అన్నారు. తరువాత 29, 30వ తేదీల్లో ప్రతినిధుల సభ జరుగుతుందని 30న టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్రనూతన కమిటీ ఎన్నుకుంటారని తెలిపారు. 28నజరిగే ప్రారంభసభకు ఉపాధ్యాయులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు, జిల్లా కోశాధికారి డి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు కే మోజెస్, శశిధర్ రెడ్డి , సిహెచ్ లింగారావు, పి చంద్రయ్య, కే సదానందం, ఎం ప్రసన్న ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి భాస్కరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బ్రహ్మచారి, గిరిధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేటలో కుక్కల బెడద



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో రోజురోజుకు కుక్కల బెడద తీవ్రతరం అవుతుంది. ప్రతి వీధిలో కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. ప్రధాన రహదారిలో వెళ్లే ద్విచక్ర వాహనదారులు కుక్కల బెడదతో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. శనివారం ఉప్పునూతల దేవేందర్ ఉదయం వాకింగ్ కి వెళ్లి తిరిగి వస్తుండగా చేనేత సొసైటీ ముందు ఒకేసారిగా 10 కుక్కలు అతనిపై దాడి చేశాయి. అక్కడే ఉన్న స్థానికులు గమనించి కర్రలతో కుక్కలను చావ బాధడంతో అతడిని వదిలి వెళ్ళిపోయాయి. ఈ ఘటనలో దేవేందర్ కుకుడి చేతికి, ఎడమ కాలుకు గాయాలయి తీవ్ర రక్తస్రావం అయింది. స్థానిక పిహెచ్సిలో వైద్యసిబ్బంది రేబిస్ వ్యాక్సిన్లు వేశారు.

గ్రామంలో ప్రతిరోజు ఎవరో ఒకరు కుక్కల బారిన పడాల్సి వస్తుందని, చిన్నారులు, వృద్ధులు రోడ్లపైకి రావాలంటేనే కుక్కల బెడదతో జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో కుక్కల బెడదను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

శారద విద్యాలయంలో గణిత శాస్త్ర దినోత్సవం



నవతెలంగాణ-పరకాల టౌన్

పరకాల పట్టణంలోని శారద విద్యాలయం హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం గణిత శాస్త్ర దినోత్సవాన్ని ప్రిన్సిపల్ మార్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన ఘనత శాస్త్ర మాడల్స్ ప్రాజెక్టులు ఉపాధ్యా యులను ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన జట్లకు ప్రిన్సిపాల్ చేతుల మీదగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. నేటి సమాజంలో గణితశాస్త్ర ప్రాముఖ్యతను ప్రిన్సిపల్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు శ్రీనివాస రామానుజయను ఆదర్శంగా తీసుకొని ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజిని,నిరోషా, శ్రీనివాస్, సుజాత ,సోనీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి : డీఎంహెచ్ఓ

- నేరేడుపల్లి సబ్ సెంటర్ తాళం వేసి ఉండడంపై ఆగ్రహం



నవతెలంగాణ-శాయంపేట

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఉపకేంద్రాలలో వైద్య సిబ్బంది ఎల్లవేళలా రోగులకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, సబ్ సెంటర్ లను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కొప్పుల గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. టీకాలు వేస్తున్న విధానాన్ని, వ్యాక్సిన్ లను భద్రపరుస్తున్న శీతలీకరణ ప్రక్రియ (కోల్డ్ చైన్) ను పరిశీలించారు. డాక్టర్ శశికుమార్ తో వ్యాధుల నమోదు, చికిత్స అందిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్‌సెంటర్ కాంపౌండ్‌కు గేట్‌లేకపోవడం వల్ల స మస్యలు ఎదురవుతున్నాయని డిఎం అండ్ హెచ్ ఓ దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి గేటు పెట్టించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కాట్రపల్లి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఉపకేంద్రాన్ని పరిశీలించి, సంబంధిత కాంట్రాక్టర్ మాజీ ఎంపిటిసి అజ్మీర ఉమారఘుసింగ్‌తో మాట్లాడారు. 2016లో సర్పంచి, ఎంపిటిసి నిధుల నుండి మొదలుపెట్టిన భవనం నిధులు లేక నిలిచిపోయిందని తెలిపారు. రాజుపల్లి లో జరుగుతున్నటువంటి వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. నేరేడుపల్లి సబ్ సెంటర్ తాళం వేసి ఉండటంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యాధికారిని విచారించగా రెండవ ఏఎన్‌ఎంలు ధర్నాలో ఉన్నారని తెలియపరచగా, మరొకసారి సబ్ సెంటర్ తాళం వేసి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని మందలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొప్పుల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలో హైపర్ టెన్షన్ (బిపి)156 మంది,డయాబెటిస్ 57, క్యాన్సర్ 3, వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య చికిత్సలు అందిస్తున్నామని, ఈ నెలలో ఈ డి డి జాబితా ప్రకారం 4 ప్రసవాలు జరిగాయని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లకు విడుదల చేసిన జన ఆరోగ్య సమితి (జేఏఎస్) అభివృద్ధి నిధులనుండి ప్రభుత్వ భవనాల్లో ఉన్న ఏఏఎం సెంటర్ల వారు పాము, కుక్క కాటులకు, టెటానస్ లాంటి వ్యాక్సిన్ లను భద్రపరచడానికి రిఫ్రిజిరేటర్లను కొనుగోలు చేయాలని, దీని కోసం ప్రత్యేకంగా ఒకసర్క్యులర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, పల్లె దావఖాన డాక్టర్ శశికుమార్, హెల్త్ సూపర్వైజర్ సీతారాం, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం



నవతెలంగాణ-నడికూడ

జాతీయ రైతు ఉత్సవలలో భాగంగా రైతు దినోత్సవం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరకాల వ్యవసాయ వాణిజ్య శాఖ నడికుడ గ్రామంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్‌బీఐ ఆర్‌ఎం అబ్దుల్ రహీం పాల్గొని మాట్లాడుతూ రైతులను వ్యవసాయ ఉత్పత్తిదారులస్థాయి నుండి వ్యవసాయ పరిశ్రమక వేత్తలుగా ఎదగాలని సూచించారు. ఎస్బిఐ బ్యాంకు పథకాలను ఉపయోగించుకొని సకాలంలో వ్యవసాయ రుణాలను రెన్యువల్ చేసుకుని ప్రభుత్వ వడ్డీ రైతు పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ చేతన్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడి ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ రైతు దినోత్సవ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరకాల శాఖ నడికూడ గ్రామానికి చెందిన రైతులను, మహిళా సంఘ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నడికూడ ఏపీఎం రమాదేవి, త్రివేణి, బ్యాంకు మేనేజర్ సతీష్ శౌరి, డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ నరేష్, ఉప్పలయ్య, క్యాషియర్ కనక స్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు న్యాయం జరగాలి : డీఆర్‌డీఓ



నవతెలంగాణ-ధర్మసాగర్

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలకు న్యాయం జరిగేలా అధికారులు పనిచేయాలని డిఆర్డిఓ మేన శ్రీను అన్నా రు. శనివారం మండలంలోని ఎ ల్కుర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇం డ్ల మొబైల్ యాప్ సర్వేపనిని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి వారు మాట్లాడుతూ మండలంలోని ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్ధి లబ్ధిదారుల ఎంపికను అర్హులైన వారికి అందేలా అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రతి వాడ వాడనా క్షేత్రస్థాయిలో సర్వే అధికారులు పరిశీలించి సమగ్ర సర్వేను ఆధారంగా లబ్ధిదారుల ఎంపికను చేయాలని సూచించారు. ఎంపిక పనితీరులు ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని, ప్రభుత్వం చేస్తున్న ఈ పనిలో అధికారులు భాగస్వాములై రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించారు. అనంత రం స్థానికంగా ఉన్న నర్సరీ సందర్శించి ప్రత్యక్షంగా పని తీరులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్‌కుమార్, ఏపీవో సంపత్, పంచాయతీ కార్యదర్శి భీమ రాజు, టీఏ మధు కర్, కర్నాకర్ ఎఫ్ ఎ కవిత తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన





నవతెలంగాణ-నయీంనగర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవంపై రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా అంబేద్కర్‌ను కించపరిచేలా చేసినవ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా ఉన్నాయన్నారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం గురించి మాట్లాడుతూ అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారని, అమిత్ షాకు కేంద్ర హోంశాఖ మంత్రిగా కొనసాగే అర్హత లేదని, వెంటనే ఆయనను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు.అంబేద్కర్‌పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని, అమిత్ షా, బీజేపీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్‌ఎస్ఎస్, బీజేపీ తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు, ఆదర్శాల పట్ల వారిలోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు.మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచిఉందని అమిత్‌షావిద్వేషాలకు కారకుడని విమర్శించారు. అమిత్‌షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, డి.తిరుపతి, ఎల్.దీప, కాడబోయిన లింగయ్య, డి.భానునాయక్, స్టాలిన్, ఎం.రమ, కె . కుమార్, వి.రాజు, టి.మల్లేశం, ఎన్టీఆర్, యాకయ్య, ఎన్.విజేందర్, ఏ. మల్లయ్య, కే.సుదర్శన తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : పార్లమెంట్ సమావేశాల సందర్భంగ డా బిఆర్ .అంబేద్కర్ పేరును ప్రస్తావిస్తుంటే ఆయన పేరును ప్రతిసారి ప్రస్తావించడం వల్ల లాభం ఏమిటి అని కేంద్రమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం పైన వేలేరు మండల కేంద్రంలో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేల్పుల రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేవు డు దేవాలయాల కంటే గొప్పవాడని ప్రజల మనసులోని ఉన్నదని ఒకరు చెప్పితే వచ్చేది కాదు,ఒకరు నేర్పిస్తే ఉన్నది కాదు, ఎందుకంటే భారత రాజ్యాంగంలో స్వేచ్ఛను, సమానత్వాన్ని , సౌభ్రతత్వాన్ని తో పాటు మనిషి ఆర్థికంగా తోటి మనిషిని మనిషి గౌరవించాలి గౌరవించబడాలి. ప్రతి మనిషి జీవిం చడానికి కూడు గుడ్డ నీడ కావాలి అంటే భారత రాజ్యాంగంలో పొందు పరిచిన ప్రాథమిక హక్కుల వల్లనే ఈరోజు మనిషి జీవించ గలుగుతున్నారన్నారు. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా వెంటనే కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మునిగడప నరసయ్య, పెండ్యాల భాస్కర్, సుంకారపల్లి వెంకన్న, జాన్నారపు రమేష్, వెంకటాద్రి, శ్రీనివాస్, సాగర్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

దామెర : డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ని ఉద్దేశించి ఈ నెల 17న పార్లమెంటులో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని దామెర మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వెంటనే అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దండు రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పోతుల కొమ్మాలు, కో-కన్వీనర్ కూనమల్ల రవీందర్, సుధమల్ల మహేందర్, కార్తీక్, బిక్షపతి, రామస్వా మి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కాకతీ కదనభేరి పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం



ఏకీకత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తహాశీల్దార్ కార్యాలయంలో శనివారం తహాశీల్దార్. సత్యనారాయణ స్వామి చేతుల మీదుగా డిసెంబర్ 22న వరంగల్‌లో నిర్వహించనున్న కాకతీ కదనభేరి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి దిల్షాద్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానాన్ని ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1 2025 అమలు చేయనున్న ఏకీకత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ ఉపాధ్యాయులతో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా సంఘ సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఉద్యోగులు డిప్యూటీ తాసిల్దార్ భాస్కర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ దేవేందర్, వెంకటేష్ జూ.స, రఘు, రాజు, రంజిత్, అశోక్, తిరుపతి, స్వప్న, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ సందర్శన

నవతెలంగాణ-వాజేడు



వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్‌రావు సందర్శించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి వాజేడు వైద్య బృందం సన్మానించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి మనోహర్, హెల్త్ ఎడ్యుకేటర్ సంపత్, వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్, మధుకర్, యెహిత, గ్యానస, హెల్త్ సూపర్వైజర్స్, వెంకటరమణ, కోటిరెడ్డి, ఏఎస్ఎం నాగేంద్ర కుమారి,సత్య నాగవేణి, లలిత కుమారి, రాజేశ్వరి, ఛాయదేవి కన్యాకుమారి, వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందిచాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో డిఎల్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...అత్యధికంగా పంట రుణాలను ఇవ్వాలన్నారు. లబ్దిదారులకు జాప్యం లేకుండా రుణాలు అందివ్వాలని సూచించారు. రుణ లక్ష్య సాధనకు సమన్వయం అవసరమని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంటరుణ లక్ష్యం 1344.57 కోట్లు కాగా ఇప్పటి వరకు 447.33 కోట్లు రుణ లక్ష్యం సాధించామన్నారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధి కారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఇ,గహ నిర్మాణాలు, ఎడ్యుకేషన్ రుణాలను క్షుణ్ణముగా సమీక్షించారు. బ్యాంకుల వారిగా వివిధ బ్యాంకు అధికారులతో వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్దిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని ఆదేశించారు. బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులను తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలి అన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామస్థాయిలో లబ్దిదారులకు అవగాహనా పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైతు వేదికలల్లో ప్రతినెల సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు మండల స్థాయి అధికారులకు కృషి చేయాన్నారు. కోళ్ల ఫారాలు, సెరికల్చర్ యూనిట్లు నెలకొల్పేందుకు రుణాలు ఇచ్చేలాకషి చేయాలని సూచించారు. రికవరీ శాతం పెంచినపుడే బ్యాంకులో రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆ దిశగా కషి చేయాలన్నారు. మహిళా శక్తి ప్రోగ్రాం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు మోడల్ సిఎస్‌సి కేంద్రాలు ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఆర్ఎస్ఈటిఐ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించాన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బిఐ ఎల్‌డిఓ అలీబాబా, డిఆర్ డిఎ, నరేష్, ఎల్‌డిఎం ఎ.తిరుపతి, పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-వెంకటాపురం



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై తక్షణమే ఆయనను బర్తరఫ్ చేసి ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ సెంటర్లో సీపీఐ(కం) మండల కమిటీ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. అమిత్‌షా, బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నా యని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు. తక్షణమే అమిత్ షాను బర్తరఫ్ చేయాలని, లేకుంటే ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను కట్ల నరసింహ చారి, మండల నాయ కులు ఆది నారాయణ, కోకిల మాణిక్యం, సత్యం పరిశిక రాంబాబు, పండా శీను, శ్రీలత పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటిడిఏ : అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో సిఐటియు, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం, ఆధ్వర్యంలో అమీత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చిటమట రమేష్, బండారి నరసింహులు, బోటా కష్ణ, ఎండి యాకూబ్, తోలం కష్ణయ్య తోకల రవి, సాదు రాకేష్, ఎన్ కృష్ణ, కోకిల బాలు, సోడి అశోక్, మడికొండ రాకేష్, గోగు మల్లయ్య, ముత్తయ్య, భూటాసింగ్ పాల్గొన్నారు.

తమ భూముల్లో మొక్కలు నాటొద్దు

ఎఫ్ఆర్ఓకు రైతుల వినతి

నవతెలంగాణ మహదేవపూర్



పలిమేల మండలం పంకెన గ్రామానికి చెందిన రైతుల పోడు భూములలో అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరమించుకోవాలని బాధిత రైతులు రేంజ్ అధికారికి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము తాత ముత్తాతల నుండి పోడు భూమిని సాగు చేసుకుంటున్నామని, గతేడాది అటవీ శాఖ అధికారుల ఒత్తిడి, అడవి పందుల బెడద వల్ల వ్యవసాయం చేయకపోవడంతో తమ భూముల్లో అటవీ శాఖాధికారులు నాటే కార్యక్రమం చేపడుతున్నారని, వెంటనే విరమించుకోవాలని కోరారు. ఒకవేళ అధికారులు అత్యుత్సహంతో మొక్కలు నాటడానికి వస్తే అడ్డుకుంటామని వినతిపత్రంలో పేర్కొన్నారు.కార్యక్రమంలో బాధిత రైతులు అంబాల పురుషోత్తం, పాగె సంతోష్, పత్రి సతీష్, పాగె మల్లయ్య, చిలుముల. చంద్రయ్య, రాజయ్య, నవాబ్, నారాయణ, కలుగూరి దుర్గయ్య, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జూకల్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-చిట్యాల



సీఎం కప్ ఆటల పోటీల్లో జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిగాని కృష్ణ శనివారం తెలిపారు. ఎంపికైన వారిలో జూకల్ గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థులు కట్ల మనోజ్ఞ అన్నం అమ్ములు, రాష్ట్రస్థాయి యోగ పోటీలకు, 9వ తరగతి విద్యార్థులు పుట్టపాక మేఘన, నూనేటి ఐశ్వర్య రాష్ట్రస్థాయి బెస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులనుఉపాధ్యాయులు సాధు మమత, మారం స్వరూప, గాజుల శ్రీనివాస్, పెద్దపెల్లి యోగానందచారి, మంగళపల్లి రామకష్ణ, తుమ్మల ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజాభిప్రాయం మేరకే ఇసుక క్వారీలకు అనుమతులు

అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ

నవతెలంగాణ-మంగపేట



ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ఇసుక క్వారీలకు అనుమతులు ఇవ్వబడుతాయని అడిషనల్ కలెక్టర్ చీమలపాటి మహేందర్‌జీ అన్నారు. శనివారం మండలంలోని వాడగూడెం రెవెన్యూ గ్రామ పరిధిలోని గోదావరి నదిలో ఇసుక క్వారీ నిర్వాహణకు ప్రజా ఆమోదం గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం మహేందర్‌జీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వాడగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజనులు ఇసుక క్వారీ నిర్వాహణకు ఏకగ్రీవంగా తమ ఆమోదం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివద్ధి శాఖ వారి ప్రతిపాదిత వాడగూడెం-3ఇసుక క్వారీ నిర్వాహణ కోసం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఈఈ సునీత ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్‌జీ మాట్లాడుతూ ఇసుక క్వారీ నిర్వాహణపై ప్రజలు నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించాలని అన్నారు. ఇసుక క్వారీ నిర్వాహణకు ప్రజలు ఆమోదించడం హర్షనీయమని, తాము నిబంధనలకు అనుగుణంగా పని చేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు. శ్రీసాయి మానస వేంచర్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ రెప్రజెంటివ్ వసంతకుమార్ మాట్లాడుతూ ఇసుక రీచ్5 హెక్టార్ల కన్నా ఎక్కువ విస్తీర్ణంలో ఉంటే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని అన్నారు. వాడగూడెంలో నిర్వహించనున్న ఇసుక రీచ్ 13.50 హెక్టార్లలో ఉంటుందని తెలిపారు. ఈ ఇసుక రీచ్ నిర్వాహణ మాన్యువల్‌గా నిర్వహించాలని, ఇసుక క్వారీలో ఎలాంటి మిషనరీ ఉపయోగించరాదని అన్నారు. ఇసుక రీచ్‌లోని ఇసుకను తరలించడానికి ట్రాక్టర్లు, ట్రక్కులు ఉపయోగించవచ్చున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలని, రోడ్డుపై దుమ్ము లేస్తే రోడ్డుపై నీళ్లు చల్లించాలని అన్నారు. అనంతరం పర్యావరణవేత్త సునందారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ వలన స్థానిక ప్రజలకు విద్య ఉపాధి అవకాశాలతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీ.జీ.ఎం.డీ.సీ ప్రాజెక్ట్ పీఓ శ్రీకాంత్, తహశీల్దార్ తోట రవీందర్, మండల పరిషత్ కార్యాలయ సూపరెండెంటివ్ ఆలేటి సుదర్శన్, ఇంచార్జి ఎంపీఓ కిశోర్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏసుపాదం, వాడగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి వనజ , గిరిజన సంఘం ప్రతినిధులు మడి శోభన్, మడి సతీష్, పోలేబోయిన రవరాజు తదితరులతో పాటు గ్రామంలోని గిరిజన ఓటర్లు పాల్గొన్నారు.

ఎమ్మార్సీ కార్యాలయానికి తాళం..!

సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ ఎమ్మార్సీ కార్యాలయంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో కార్యాలయం వెలవేలబోయి తాళం పడింది. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 13 రోజులుగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సమ్మెలో పాల్గొంటున్న నేపథ్యంలో కార్యాలయంలో ఎవరు లేకపోవడంతో తాళం వేశారు. సమ్మెలో భాగంగా



ప్రతీ రోజు భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు టెంటు కింద కూర్చొని నిరసన తెల్పుతున్నారు. వీరు సమ్మె చెయ్యడం వల్ల మండల విద్య శాఖలో మధ్యాహ్న భోజనం బిల్లులు, ఆన్లైన్లో నమోదు పనులు, యుడైస్లో తదితర పనులన్నీ ఎక్కడికక్కడ నిలిసిపోయాయి. తమకు సిఎం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు. శనివారం సమ్మెలో యం.ఐ.యస్ కోఆర్డినేటర్ డి. సవెందర్, కంప్యూటర్ ఆపరేటర్ యం.సంపత్,సిఆర్పిలు ఎల్.సమ్మయ్య, సమత, పుష్పలత, ఐఆర్పీలు పి.జనార్ధన్, ఎ.సమ్మిరెడ్డి, మెసెంజర్ షాయక్ పాల్గొంటున్నారు.

జిల్లా జ్యూడిషల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

న్యాయవ్యవస్థ బాగుండాలంటే ఉద్యోగులు అందరూ బాగుండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు అన్నారు. శనివారం జిల్లా అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబినందించారు. ఎన్నికల అధికారిగా జి. అనితవాని వ్యవహరించగా, జ్యూడిషల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆల్ ఇండియా సెక్రటరీ కుమ్మరి జగన్నాథం ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షులుగా ఒల్లాల సదానందం, ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి సాయి చరణ్, ట్రెజరీర్‌గా కే. స్వప్న, గౌరవ అధ్యక్షులుగా జి. అనితవాని, అసోసియేట్ ప్రెసిడెంట్ జి. అనిత, ఉపాధ్యక్షులుగా వి. శాంత, టి. రజిత, కే. జగదీశ్వర్ రెడ్డి, ఆర్గనైసింగ్ సెక్రటరీ కే. శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ లుగా ఎన్. శ్రీజ, సిహెచ్. కరుణ శ్రీ, సఫ్వాన్, లేడీ రెప్రెసెంటేటివ్ బి. ప్రతిమ, స్పోర్ట్స్ సెక్రటరీ ఎస్. బన్సీ వైష్ణవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి. శివ, సిహెచ్. అనూష, రఘువీర్, బి. ప్రసూన, డి. సౌజన్య, ఆర్. చైతన్య బి. దీపిక రాథోడ్, పి. రజిత ఎన్నికయ్యారు.





రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జయ శంకర్ భూపాలపల్లి కేంద్రంలో జిల్లాస్థాయిలో జరిగిన క్రాస్ కంట్రీ పోట ీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రధానో పాధ్యాయు రాలు పి సరిత అభినందనలు తెలిపారు. వారిలో పెద్ది ఐశ్వర్య,పెద్దగడ్డ 2 .కి.మీ కృష్ణవేణి 2 కి, మీ, గరిగే సాయిస్నేహిత 2.కి.మీ కర్నూల్‌లో ఆదివారం జరుగబోయే పదో తెలంగాణ క్రాస్ కంట్రీ పోటీలలో పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పీజికల్ డైరెక్టర్ గురుసింగ పూర్ణిమను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ,సుధారాణి,రజిత, సరిత. ప్రసూన ,వసుధప్రియ,వలి పాషా సమ్మయ్య శ్రీనివాసు వీరేశం, అంజనేయులు తదితరులు అభినందించారు.



కాంట్రాక్ట్ ఏఎన్ఎంల రాస్తారోకో

అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-ములుగు



కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, రాత పరీక్ష రద్దు చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన 48గంటల నిరసన పిలుపులో భాగంగా రాస్తా రోకో చేయడానికి హైవే రోడ్డు మీదకి వెళ్తున్న ఏఎన్ఎంలను ఎస్సై లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బండారు పల్లి రోడ్డు మీద కాసేపు ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులకు ఆందోళనకారులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడారు. గత ప్రభుత్వాలన్నీ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు అన్యాయం చేస్తూనే వచ్చాయని, ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఏఎన్ఎంల రెగ్యులరైజేషన్‌పై దృష్టి పెడితే నిజమైన ప్రజా ప్రభుత్వం అవుతుందని అన్నారు. 25ఏండ్ల అనుభవం ఉన్న వారికి మళ్లీ రాత పరీక్ష పెట్టాలనడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా పూర్ణ ఆలోచన చేసి రాత పరీక్ష రద్దుచేసి ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జమున, సూర్యకాంతమ్మ మంజుల, సుగుణావతి, అరుణ, సీత ,సునీత, సోమలక్ష్మి ,అనురాధ, లక్ష్మి, కౌసల్య తిరుమల, చంద్రకళ, పుష్పలత పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-గణపురం



విద్యార్థుల్లో సజనాత్మకత వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం గణపురం మండలం చెల్పూరు కేటిపిపి లోని డి.ఏ.వి పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించ డానికి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు శాస్త్రజ్ఞానాన్ని ప్రజలకు చేరవేసే ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సైతం ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కేటిపిపి సి.ఈ శ్రీప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపల్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల రోడ్డుపై వంట వార్పు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



కొనసాగుతున్న సమగ్రశిక్షా ఉద్యోగుల సమ్మె ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె శనివారం 12వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు పార్ట్‌టైం ఇన్స్టక్టర్ వెంకటేశ్వర్లు-అరుణ దంపతుల సహకారంతో రోడ్డుపై వంటవార్పు నిర్వహించి, రోడ్డుపైన భోజనాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నినాదాలు చేశారు. అనంతరం (ఎస్‌జిటి) ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ గణపతి, బత్తుల సదనందం దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంటాక్ట్ ఉద్యోగులకు మద్దతు తెలిపి మాట్లాడారు.. విద్యా వ్యవస్థలో 18ఏండ్లుగా సేవలందిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శి ఎం.డీ చాంద్ పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, ఎస్ ఓ లావణ్య, శైలజ, మనోరమ, సంఘం సభ్యులు నిర్మల, హేమలత, నరేష్, ,ఆసిఫ్, తిరుపతి, చంద్రకళ, కనక లక్ష్మి, శ్రీనివాస్, రమేష్, శ్రావణి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ఐటీడీఏలో పని చేస్తున్న దినసరి ఉద్యోగులు ఆరోగ్య శ్రీని సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ఎస్ఓ సురేష్‌బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో పనిచేసే దినసరి ఉద్యోగులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఓ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సంవత్సరానికి రూ.10లక్షల సాయం అందిస్తోందన్నారు. ఈ పథకం ఒక కుటుంబానికి వర్తిస్తుంది తెలిపారు. అదేవిధంగా ఆరోగ్య శ్రీ జిల్లా మేనేజర్ విక్రమ్ మాట్లాడుతూ 1835 రోగాలకు ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 88ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. 104 నంబర్ కాల్ చేసి మీ సమస్య, చికిత్సల వివరాలను తెలుసుకోవాలన్నారు. డయాలసిస్ రోగులకు ఏటూరు నాగారం ఆస్పత్రిలోనే చికిత్స ఉందన్నారు. కార్యక్రమంలో జాబ్స్ జిల్లా అధికారి కొండల్‌రావు, ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం అధికారి మహేందర్, టీం లీడర్ సుమన్, ఆరోగ్య మిత్ర కొండ రమేష్, సరస్వతి, రాంబాబు, శివ, ఉద్యోగులు పాల్గొన్నారు.

'సెయింట్ ఆంథోనీస్'లో గణిత విజ్ఞాన ప్రదర్శన

నవతెలంగాణ-ములుగు




జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఎర్పాటు చేసిన గణిత విజ్ఞాన ప్రదర్శనలో ముఖ్య అతిథులుగా ములుగు డీఎస్పీ రవీందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మండల విద్యాధికారి శ్రీనివాసులు పాల్గొని విద్యార్థుల ఎగ్జిబిట్స్ తిలకించి, వారి ప్రతిభను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జీవితంలో చదువులతో పాటు ఆటల్లో రాణిస్తూ అలాగే పరిశోధనలు కూడా చేస్తూ ఉన్నతమైన స్థాయికి ఎదిగి కుటుంబానికి, చదువుకున్న పాఠశాలకు అలాగే సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు పాఠశాల కరస్పాండెంట్ కవితా రెడ్డి, హెడ్మాస్టర్ కందాల రమేష్, డైరెక్టర్ బొల్లం రవి, సానికొమ్ము వెంకటప్ప రెడ్డి, ఏళ్ల మధుసూదన్, శాలువా కప్పి సన్మానించారు. ఆ తరువాత ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

పేదలకు స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి

ఇండ్లు లేని నిరుపేదలతో నిరసన

నవతెలంగాణ-తాడ్వాయి




ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇండ్ల పట్టాలిచ్చి, లబ్దిదారులకు పంచకుండా ఖాళీగా ఉన్న కాటాపూర్ ఇండ్ల స్థలాల భూమిలో పేదలతో కలిసి ఎర్రజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో ప్రభుత్వం 106నిరుపేదలకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారని, వాటిని ఇప్పటి వరకు పంచి ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని చిరంజీవి మండిపడ్డారు.గత ప్రభుత్వంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేసి లబ్ధిదారులకు ఇస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ఆచరణలో సాధ్యం కాలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలోనైనా అధికారులు స్పందించి వారంరోజుల్లోగా పట్టాలిచ్చిన పేదలకు ఇంటి స్థలాలను పంచి, అందులో గృహలక్ష్మి ద్వారా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే జనవరి మొదటి వారంలో ఎర్రజెండాలు పాతి, పేదల ఆధ్వర్యంలో గుడిసెలు వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(కం) కార్యదర్శి సభ్యుడు చిట్టినేని శ్రీను, కాటాపూర్ సహాయ కార్యదర్శి ఎర్రోజు సత్యనారాయణ, కార్యదర్శి కాటా నర్సింగరావు, గిరిజన సంఘం మాజీ నాయకులు బాబురావు, మహిళలు లంజపెల్లి రేణుక, మడిపెల్లి భాగ్య, ఇల్లందుల లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ఎంపీపీఎస్, జెడ్‌పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో భాగంగా శనివారం ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు ఎంఈఓ గొంది దివాకర్ తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో వివిధ రకాల తెలంగాణ వంట కాలు పేరెంట్స్‌తో తయారు చేయించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల పేరెంట్స్ తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించి పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేణుక, వనజ, సుగుణదేవి, వెంకటలక్ష్మి పేరెంట్స్ పాల్గొన్నారు.



'కార్మెల్ కాన్వెంట్' సహకారం అభినందనీయం

- పాలకుర్తి తహసిల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ-పాలకుర్తి

పేదలకు కార్మెల్ కాన్వెంట్ స్కూల్ సహకారం అందించడం అభినందనీయమని తహసిల్దార్ పి.శ్రీనివాస్ అన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా శనివారం మండల కేంద్రంలో గల కార్మెల్ కాన్వెంట్ స్కూల్ అధికారులు, విద్యార్థుల సహకారంతో 50 మంది పేదలకు దుస్తులు నిత్యావసర సరుకులను ఎంపీడీవో రాములు, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, విద్యుత్‌శాఖ అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్ రావు, కార్మెల్ ఎడ్యుకేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మరియా ఆగస్టు, పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్ బెత్ తో కలిసి దుస్తులను, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు కార్మెల్ కాన్వెంట్ స్కూల్ అండగా నిలవడం సమాజానికే స్ఫూర్తిదాయకమన్నారు. ఇదేస్ఫూర్తితో ప్రజలందరూ సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్మెల్ కాన్వెంట్ స్కూల్ నిర్వాహకులు సీనా, రెవరెండ్ సిస్టర్ త్రెస, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మెల్ కాన్వెంట్ విద్యార్థుల ప్రతిభ

మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను కనబరిచారు. ఇటీవల జనగామలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సీఎంకప్ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభను కనబరిచిన కార్మెల్ కాన్వెంట్ స్కూల్ వి ద్యార్థులు వెంకటేష్, సాయిచరణ్, రామ్‌చరణ్, సుహాస్య, అక్షర సీఎం రాష్ట్రస్థా యి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్ బెత్ శనివారం తెలిపారు. రాష్ట్రస్థాయిపోటీలకు ఎంపికైనవిద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థా యిలో కార్మెల్‌స్కూల్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి జాతీయస్థాయికి ఎదగాల ని ఆకాంక్షించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీడీ శ్రీనివాసును అభినందించారు.

బంగారు భవిష్యత్‌కు బాటలు వేసిన బడిని మరవద్దు

- వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య
- కన్నుల పండుగగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు



నవతెలంగాణ-జఫర్‌గడ్

విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసిన గురువులు, పాఠశాలను జీవితంలో మరవవద్దని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య అన్నారు. శనివారం మండలంలోని కూనూరు జెడ్పీహెచ్‌ఎస్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ఎంపీ కావ్య ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బాల్యం అంటేనే ఒక మధుర స్మృతి, ఏ పాఠశాలకైనా విద్యార్థులే పునాది, పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తు న్నానన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ బాల్యం అంటేనే ఒక మధురస్మృతి అని అలాంటి బాల్యాన్ని గుర్తు చేసుకునే అవకాశం రావడం అదృష్టమన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఏ పాఠశాల నిలబడాలన్నా విద్యార్థులే పునాది అని మనకు చదువు, సంస్కారం, జ్ఞానాన్ని నేర్పిన పాఠశాలకు తిరిగి మనం ఏదోఒకటి ఇవ్వాలన్నారు. అందుకు డబ్బులే ఇవ్వాల్సిన అవసరం లేదని, ఉద్యోగ, వ్యాపారరంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు నెల ఒక రోజు పాఠశాలకు వచ్చి మీఅనుభవాలను విద్యార్థులతో పంచుకోవాలని తెలిపారు. అప్పుడే మీరు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు నాగమల్ల అశోక్, పిట్ట రాజు, ఆడెపు శ్రీనివాస్, ప్రమోద్ రెడ్డి, పల్లె పార్టీ జైపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సరిత, శోభారాణిలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం సక్రమంగా నిర్వహించాలి



నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యమైన భోజనంతో నిర్వాహకులు సక్రమంగా నిర్వహించాలని ఎంఈవో వెంకటొరెడ్డి అన్నారు. శనివారం ఆలింపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం హెచ్‌ఎంలు స్వర్ణతార అధ్యక్షతన నిర్వహించగా ఎంఈవో హాజరై పోషకహార విలువల గురించి వివరించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, మధ్యాహ్న భోజన కార్యక్రమ నిర్వహణ, విద్యార్థుల ప్రగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలోఅమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షు రాలు విజయలక్ష్మి, మాజీ సర్పంచ్‌బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మసూద్ తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్‌రాజును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపెట

బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం బాల్ రాజు పద్మశాలి సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా ఎన్నిక అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్,జిల్లా సందీప్, కొండహరికృష్ణ,ప్రకాష్,అఖిల్ మాల, తిరుపతిరెడ్డి,దాచేపల్లి అభి తది తరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-పాలకుర్తి

క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో గల కార్మెల్ కాన్వెంట్ స్కూల్లో సెమీ క్రి స్మస్ వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్‌బెత్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. క్రిస్మస్ వేడుకలను పుర స్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యా ర్థి ని, విద్యార్థుల కళా ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో నియోజకవర్గ కన్వీనర్ రిటర్నింగ్ అధికారి ఐలోని అంజి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నూతన బూత్ కమిటీ లను నియమించడం జరిగింది. 212 బూత్ అధ్యక్షులుగా ఆకుల రవి, 213 బూత్ అధ్యక్షులుగా ముత్యాల కృష్ణని, 214 బూత్ అధ్యక్షులుగా లింగాల ఆదిత్య ని నియమించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాయకులు పేరుమాండ్ల వెంకటేశ్వర్లు, దూసరి విజయ్,ఎదునూరి నాగరాజు, కొండబోయిన సంపత్ యాదవ్ , మెడ శ్రీను, వీరస్వామి పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-పాలకుర్తి



లయన్స్ క్లబ్‌ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో మండలంలోని విసునూరులో గల పేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాఘవరావు నేతృత్వంలో 55మంది పేదలకు దుప్పట్లను, పదవ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ బుక్కులను లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పుల్లయ్యతో కలిసి రాఘవరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి కార్యదర్శి చిదురాల మహేందర్, కోశాధికారి పబ్బ సంతోష్, చార్టెడ్ ప్రెసిడెంట్ బజ్జూరి వేణుగోపాల్, నంగునూరు రవీందర్, లయన్స్ మెంబర్ కపాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో ఉత్తమ ప్రతిభ వెలికితీతే సీఎంకప్ లక్ష్యం

- జవరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ముగిసిన జిల్లాస్థాయి సీఎంకప్-2024

నవతెలంగాణ-జనగామ

పల్లెల నుంచి ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సీఎం కప్ - 2024 ముగింపు, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున లతో కలిసి ఎంపీ కడియం కావ్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రానున్నరోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల హబ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఓటమి గెలుపుకు పునాది అని ప్రయత్నించి ఓడిపోవచ్చేమో కానీ ప్రయ త్నించకుండా ఓడిపోకూడదన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని అప్పుడే మానసికంగా ఉల్లాసంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. ప్రథమంగా బాలికలు క్రీడల్లో రాణించాలంటే నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో ఎంతోమంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని, అందుకోసం ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఏసియాగేమ్స్, ఒలింపిక్స్‌లో అత్యధిక పతకాలు సాధించేందుకు గ్రామస్థాయిలో ఉత్తమ క్రీడాకారులను గుర్తించి, వారికి అన్నిరకాల వసతులు కల్పించి, శిక్షణ అందించనున్నట్లు వివరించారు. చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో భాగ స్వామ్యం కావాలని, ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రో త్సాహించాలని తెలిపారు. విద్యార్థులు, క్రీడాకారులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, క్రీడల్లో మరింతగా రాణించాలన్నారు క్రీడాకారులు అందరికీ ఆదర్శంగా నిలవాలని, తద్వారా రాష్ట్రాన్ని, దేశాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు.



అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎంకప్-2024 క్రీడలను అక్టోబర్ నుంచే ప్రారంభించడం జరిగిందన్నారు. సీఎం కప్ జ్యోతి ర్యాలీని ప్రదర్శించడం జరిగిందని, ఈ నెల 16 నుంచి 20 వరకు యోగా, పారాలింపిక్ క్రీడలు, తదితర 28 రకాల అన్ని క్రీడలను నిర్వహించామన్నారు.

క్రీడల్లో విజేతగా నిలవడం కంటే ముఖ్యంగా పాల్గొనడం ప్రధానమని, దీని ద్వారా ఎంతో నేర్చుకోవచ్చన్నారు. చదువుతో పాటు క్రీడలను కొనసాగించాలని, దీంతో అన్ని ఉద్యోగ పోటీ పరీక్షల్లో కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తిమ్మంపేటలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాన్ని నిర్మించతలపెట్టిన తరుణంలో అందులో భాగంగా స్పోర్ట్స్ ఆడిటోరియం, ఇండోర్, ప్లే గ్రౌండ్ ఉంటుందన్నారు. ఈ సీఎం కప్ క్రీడలను విజయవంతం చేసిన జిల్లా యంత్రాంగానికి, పోటీల్లో గెలిచిన జిల్లాస్థాయి క్రీడల విజేతలకు, రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి ఎంపీ సీఎం కప్ - 2024 జిల్లాస్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులందరికీ ప్రశంసాపత్రాలతో పాటు గోల్డ్, సిల్వర్ మెడల్స్, సీఎం కప్ లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జనగామ ఏసీపీ పార్థసారథి, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, డీఆర్డీఏ వసంత, ప్రజాప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వమతాల అభ్యున్నతికి ప్రజాప్రభుత్వం కృషి

- సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- కేక్ కట్‌చేసి క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-పాలకుర్తి

సర్వమతాల అభ్యున్నతికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల బషారత్‌గార్డెన్‌లో సెమీక్రిస్మస్ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఫ్రెస్ట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనం తరం కేక్‌కట్ చేసి క్రిస్టియన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సామరస్యానికి ప్రతీక అన్నారు. క్రిస్మస్ వేడుకలను శాంతియుత వతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి క్రిస్టియన్ సోదరులకు ఫ్రెస్ట్ కా ర్యక్రమాన్ని నిర్వహించి క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ వేడుకల సందర్భంగాఅధికారికంగా శుభా కాంక్షలు తెలపాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో క్రిస్టియన్లకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల భాస్కర్‌నాయక్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, క్రిస్మస్ వేడుకల పర్యవేక్షకులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వాంకుడోత్ హనుమాన్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌ఎర్రబెల్లిరాఘవరావు, తహసిల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీవో ఎ.రాములు, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ రాకేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, పాస్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పాల్స్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-జనగామ

స్థానిక సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాలలో శనివారం మేరీ క్రిస్మస్ సందర్భంగా పాఠశాలలో మేరీ క్రిస్మస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి పిల్లలందరూ మేరీ క్రిస్మస్ గ్రీటింగ్స్ కార్డ్స్ ను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించడం జరిగింది.అలాగే పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు వివిధ నత్య ప్రదర్శనను, నాటికలను, శాంతాక్లాస్ తాత వేషాలు వేసి ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారు రెవరెండ్ ఫాదర్ ఎస్.మరియా జోసెఫ్ గారు విద్యార్థులకు వివిధ బహుమతులను కూడా అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై కేసులు నమోదు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సెంటర్ డివైడర్ నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులునమోదు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం)పట్టణ కమిటీ ఆధ్వ ర్యంలో శనివారం వివిధకూడళ్లలో సెంటర్ డివైడర్ల పనులు, హనుమకొండ, సూర్యాపేట, సిద్దిపేట, హైదరాబాద్ రోడ్డుల డివైడర్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలో సుందరీకరణ కోసం చేపట్టిన సెంటర్ డివైడర్ పనుల నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకమైన సిమెంటు ఇసుకతో పనులు చేపట్టారని ఆరోపించారు. నాసిరకంగా నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులుపెట్టి ఆ పనులు జరిగిన సమయంలో విధులు నిర్వహించిన మున్సిపల్ అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పట్టణంలో రూ.20 కోట్లతో చేపట్టిన సెంటర్ లైటింగ్ డివైడర్ నిర్మాణం పనులు చేపట్టారన్నారు. ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మించిన కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు రికవరీ చేసి ఆ కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టిన క్రిమినల్ కేసులునమోదుచేయాలన్నారు. ఈ విషయంపనులు ప్రారంభించిన 2019లోనే నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదని సీపీఐ(ఎం) ప్రభుత్వం, నాటి జిల్లాఅధికారులకు పలుమార్లు తెలియపరిచినట్లుగా గుర్తు చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారులు కమిషన్ల కోసం కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చి పనులు చేయించడం వల్ల నాణ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. నీళ్లుపట్టకుండా ఎలాంటి క్యూరింగ్ లేకపోవడంతో పగుళ్లు పట్టి ఎక్కడికక్కడ ఊడిపోతున్నాయన్నారు.

మున్సిపల్ అధికారులు మాత్రం ఎటువంటి పర్యవేక్షణ లేకుండా వారి కమిషన్ల కోసం సంతకాలు చేసి బిల్లులు ఇచ్చారు చెల్లించారన్నారు. కాబట్టి తక్షణమే అప్పు ఉన్నటువంటి అధికారుల, కమీషనర్, చైర్‌పర్సన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజాధనం వృథాను కాపాడాలన్నారు. కాంట్రాక్టర్ వద్ద డబ్బులు రికవర్ చేయకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అలాగే ఈ విషయం సిబిఐకి ఫిర్యాదు చేస్తామని, కోర్టులో ప్రజాప్రయోజనాల వాజ్యం మేసి న్యాయపోరాటం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, నాయకులు తూటి దేవదానం, పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం, బొట్ల శ్రావణ్, పందిళ్ళ కళ్యాణి, పల్లెల లలిత, బూడిది ప్రశాంత్, పాము శ్రీకాంత్, నాయకులు బూడిది అంజమ్మ, ఎర్ర అనిత, ధరావత్ మహేం దర్, అజ్మీర సురేష్‌నాయక్, పుతుకునూరి కనకాచారి, చింతల శ్రీలత, దాసగాని సుమా, భూక్య యాకయ్య, కొమ్ముగళ్ళ మనీ, బండ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి అమిత్‌షా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలి







- కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-జనగామ

అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి డిమాండ్ చేశారు. అమిత్ షా వాక్యాలను ఖండిస్తూ శనివారం జనగామ జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోం మంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న కోట్లాదిమంది అనగారిన వర్గాల వారికి జరిగిన అవమానమని అన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. భారత ప్రజలపై మనువాద భావచనాన్ని వృద్ధి ఎందుకు ఈ శక్తులు అవిశ్రాతంగా పనిచేస్తున్నాయన్నారు. సమానత్వం కోసం అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మను ధర్మాన్ని అమలు చేయడం కోసం బీజేపీ ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తుందని, అంబానీ అధానీలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవలో మునిగిపోయిందని ఆరోపించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహాను భావుని అవమానించడం, అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు. ప్రజా సమస్యల ఏజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంటు సమావేశాల సమయాన్ని వృథా చేయడం సరైనది కాదని హితువు పలికారు.

ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మధర్, కలుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, అంబేద్కర్ ఇష్టు కన్నారపు పరశురాములు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, కేవీపీఎస్ మహిళా కో-కన్వీనర్ ఎండి.హతియా సుల్తానా కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్‌కుమార్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మాభిక్షం ఆటో యూనియన్ రంగం నాయకులు బూడిద ప్రశాంత్ ఐద్వా పట్టణ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమ, భాషాపాక విష్ణు కెవిపిఎస్ నాయకులు గడ్డం యాదగిరి మారపాక రమేష్ ఆరూరి కష్ణ బూడిద అంజమ్మ ఎర్ర అనిత, బండ రమ, చింతల శ్రీలత, కొమ్మగల్ల మని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా క్షమాపణ చెప్పాలి

పాలకుర్తి రూరల్ : జమిలి ఎన్నికల పేరుతో మరోసారి కుట్రలు లేపి భారత పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో రాజీవ్‌చౌరస్తాలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వ ర్యంలో అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి ని వెంటనే బర్తరఫ్ చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా హోంమంత్రి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మను ధర్మాన్ని అమలు చేయడం కోసం బీజేపీ ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బీజేపీ కాలరాస్తుందని, అంబానీ, అదానీలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవలో మునిగిపోయిందన్నారు. కుల మతాల మధ్య కొట్లాట లు సృష్టిస్తూ దేశఐక్యతను మంటగలుపున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ రాసి న రాజ్యాంగంపైన ప్రమాణంచేసి పదవి అనుభవిస్తూ గొప్ప మహానుభావుని అవమానించడం, అవహేళన చేయడం బీజేపీ రాజనీతికి నిదర్శనం అన్నారు.

ప్రజా సమస్యల ఏజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంట్ సమావేశాల సమయాన్ని వృథా చేయడం సరైనది కాదని ఆయన హితువు పలికారు. కేంద్రహోంశాఖ మంత్రి అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణ గారిన ప్రజ లకు జరిగిన అవమానం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, భూమా వెంకన్న, వేల్పుల కొమురయ్య, శివరాత్రి సోమయ్య, సీఐటీయూ నాయకులు ఎల్లయ్య, గడ్డం పరశురాములు, ఎడవెల్లి కుమార్, రాచర్ల రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రమంత్రి అమిత్‌షాను వెంటనే మంత్రిపదవి నుంచితొలగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ గారు మాట్లాడుతూ భారత పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని అమిత్ షాను కేంద్రహోం మంత్రి పదవిలో నుండి తొలగించాలని అన్నారు భారత పార్లమెంటు చరిత్రలో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత పై వ్యంగ్యంగా మాట్లాడటం హేయమైన చర్య అని బిజెపి తన మనువాద ధోరణి మరోసారి పార్లమెంటు సాక్షిగా బయటపడిందని అన్నారు ఈ దేశ ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడటం పార్లమెంటు ప్రతిష్ట అగౌర పరచడం అంబేద్కర్ రాసి న రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు వెంటనే అమిత్‌షాను హోంమంత్రి పదవి నుండి తొలగించాలని లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మనలాపురం ఎల్లయ్య, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, గోల్కొండ ఈదమ్మ, దండుగుల మురళీ, రామగల అశోక్ నరసింహస్వామి, గుండా రవి, కనకం విజయ్, నీలమనేమ్మ, మేకల మల్లమ్మ, హరిస్వర్ణ, తిరుపతమ్మ సులోచన కావ్య సుంచు కవిత పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
ఆదివారం డిసెంబర్ 22, 2024
www.navatelangana.com

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: ఎంఈవో

నవతెలంగాణ-గార్ల:



వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న నూతన మెనూను తూచా తప్పకుండా పాటించాలని ఎంఈవో మంకిడి వీం భద్రరావు అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా విద్యాలయంలో మధ్యాహ్న భోజనాన్ని శనివారం ఎంఈవో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించినప్పుడే విద్యాపరమైన సత్ఫలితాలు కలుగుతాయన్నారు. వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా వంటలను చేయాలని సిబ్బందికి పలు సూచించారు.

హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించిన హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం)పార్టీ జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యులు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో అలువాల వీరయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా జి.నాగయ్య పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం శాఖామంత్రి అమిత్‌షాను మంత్రి పదవీలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. తక్షణమే హోంమంత్రిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారత పార్లమెంట్ చరిత్రలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాతపై వ్యంగ్యంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. బిజెపి



మనువాద ధోరణి మరోసారి పార్లమెంట్ సాక్షిగా బయట పడిందన్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం పార్లమెంట్ ప్రతిష్టను అగౌరవ పరచడం రాజ్యాంగ విలువలను అవమానించడమేనన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవీ అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం, అవహేళన చేయడం, బిజెపి రాజనీతికి నిదర్శనమన్నారు. ఆదాని కుంభకోణాలు బయటపడకుండా ఉంచేందుకు జమిలి ఎన్నికలు అని కొత్త ఎజెండాను దేశ ప్రజల ముందుకు తీసుకురావడం అవినీతిపరులను కాపాడడం కోసమేనన్నారు. దేశ ప్రజలను మరింత దరిద్రంలోకి దిగజార్చే ప్రయత్నంలో భాగమే జమిలి ఎన్నికలన్నారు. ప్రజా సమస్యల ఎజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంట్ సమావేశాల సమయం వృథా చేయడం సరైంది కాదన్నారు. యావత్ భారత సమాజాన్ని అవమానపరిచే విధంగా అంబేద్కర్‌ని అవమానపరిచే వాఖ్యలపై మంత్రి పదవీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, గుణగంటి రాజన్న, ఆకుల రాజు, కందునూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్‌లు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి
పోచంపల్లి, గంట్లకుంట భూనిర్వాసితులకు రూ.11.40 కోట్ల చెక్కుల పంపిణీ
పునరావాస కల్పనకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-పెద్దవంగర:

రాష్ట్రంలోని భూనిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. పోచంపల్లిలో 250 మంది దేవాదుల భూ నిర్వాసితులకు మంజూరైన రూ.11.40 కోట్ల చెక్కులను తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్‌తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ దేవాదుల కాలువ నిర్మాణంకోసం గంట్లకుంట, పోచంపల్లి రైతులు 30 ఎకరాల భూమి ఇవ్వడం గొప్ప విషయమన్నారు. భూములు కోల్పోయిన రైతులు ఆందోళన చెందవద్దని, కేవలం నష్టపరిహారం చెల్లించడమే కాకుండా, వారికి జీవనోపాధి కల్పించడానికి ప్రత్యేక చొరవ చూపుతానన్నారు. గత ప్రభుత్వం భూనిర్వాసితులను ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. ప్రాజెక్టులు, కాలువల వల్ల నష్టపోయిన భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు. నష్టపరిహారం చెల్లించడంతో పాటు రైతులకు పునరావాస కల్పనకు కృషి చేస్తానన్నారు. రైతాంగాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యాఖ్యానించారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ తీర్చిదిద్దుతానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కాగా మొత్తం 110 మంది రైతులకు గాను 89 మంది భూ నిర్వాసితులకు ఎమ్మెల్యే నష్టపరిహారం చెక్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో దేవాదుల ప్రాజెక్టు ఈఈ సీతారాంనాయక్, డీఈ కిషన్ ప్రసాద్, ఏఈ కిషోర్, ఎంపీడీవో వేణుమాధవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, ధరావత్ సురేష్ నాయక్, సుంచు సంతోష్, సీనియర్ నాయకులు గంజి విజయ్ పాల్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, డైరెక్టర్లు మదన్ మోహన్‌రెడ్డి, ముత్యాల పూర్ణచందర్, బానోత్ గోపాల్‌నాయక్, బానోతు శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాసాల ప్రభాకర్, రాజు, సోమునాయక్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28న బస్సు జాతాను జయప్రదం చేయండి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి
సీఐటీయూలో చేరిన ఆశాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఆశా కార్యకర్తలు కరుణ, హసీనల ఆధ్వర్యంలో శనివారం సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్నల సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా కాసు మాధవి మాట్లాడుతూ ఆశా కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న సీఐటీయూలో ఆశాలు చేరడం పోరాటాలకు మరింత బలం చేకూరుస్తుందని, సంఘంలో చేరిన ఆశాలను ఆమె అభినందించారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశాలకు రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం, పని భద్రత హామీలను అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో



డిసెంబరు 15 నుండి రాష్ట్ర వ్యాప్త బస్సు జాతా ప్రారంభమై వివిధ జిల్లాల్లో పర్యటనలు చేస్తూ ఆశాలను చైతన్య పరుస్తున్నట్లు వివరించారు. బస్సు జాత ఈనెల 28వ తేదీన మహబూబాబాద్‌కు చేరుకుంటుందని ఈ సందర్భంగా జిల్లాలోని ఆశా వర్కర్లంతా ఈ జాతాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనచారి

నవతెలంగాణ-మరిపెడ

పోరాటాల గడ్డ నల్గొండలో డిసెంబర్ 28, 29, 30 తేదీలలో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు సీతారాంపురం, గుండెపుడి, మరిపెడ పాఠశాలలలో మహాసభల పోస్టర్లను అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగ నాయక్, సీహెచ్ ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై ఈసభల్లో చర్చించనున్నారని, రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి కీలక తీర్మా నాలను ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అను గుణంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈసభ ఒక వేదిక కానుందన్నారు. ఈమహాసభల్లో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయక త్వంతోపాటు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డిలు పాల్గొని సందేశాలు ఇస్తారన్నారు. అదేవిధంగా విద్యా సదస్సులో విద్యలో రాజ్యాంగ విలువల గురించి, జాతీయ విద్యా విధానం-ప్రభుత్వ విద్యపై దాని ప్రభావం, భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుందనే అంశాలపై వక్తలు ప్రసంగిం చనున్నారని, ఈమహాసభలకు ఈప్రాంతం నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈప్రాంతం నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహా సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈఆవిష్కరణలో ప్రధానో పాధ్యాయులు రామచంద్రు, అనంతరావు, మురళీకృష్ణలతోపాటు మండల బాధ్యులు నెహ్రూ, దేవులా, మంగులాల్, చంద్, వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ, ప్రసాదరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి విజేతలకు కలెక్టర్ అభినందన

నవతెలంగాణ-మహబూబాబాద్



జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ, ఈనెల 14, 15, 16వ తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలోని సాంకేతిక విద్య కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన చెకుముకి రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో మహబూబాబాద్ జిల్లా నుంచి పాల్గొనిన పెద్ద వంగర మండలం, చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆర్.లుకేష్, ఆర్. రవి కీర్తన్, వి.వర్షిత్‌లు ఒక టీంగా ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమం విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. ఈవిజయాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ విద్యార్థులను తన చాంబర్‌లో అభినందించారు. వారిని అభినందిస్తూ, భవిష్యత్తులో ఈ విధంగా కష్టపడుతూ ఉన్నత స్థాయిలను అధిరోహించాలని పిల్లలకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి, బి అప్పారావు, జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాహితీ శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ప్రతాపని మంగపతి రావు, చెకుముకి కన్వీనర్ ఆగుర్తి సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.విజయ్‌కుమార్, గైడ్‌టీచర్, యు.యుగేందర్, ఎ.కొటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీ కథనభేరీ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

సీపీఎస్ అంతం ఉద్యోగుల పంతం పోస్టర్ ఆవిష్కరణను టీఎస్ సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం ఆవిష్కరించారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్‌లో జరిగే ఈ సమావేశానికి అధిక సంఖ్యలో సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు. మండలంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ రవికుమార్, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ కోమల, ఎంపీడీవో ఆఫీస్ వీరస్వామి, పోలీస్‌స్టేషన్ లో ఎస్సై గిరిధర్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ అయోధ్యపురం, జడ్పీహెచ్ఎస్ పోనుగోడు పాఠశాలల్లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీఎస్ సీపీఎస్‌ఈయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిచంద్ర, మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, సీపీఎస్ ఉపాధ్యాయులు ఈక ఆదినారాయణ, ఇస్లావత్ చందా, మనోహర్ మండల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేయాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను జిల్లాలో మరింత విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు,మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి శనివారం ఐడీవోసీలోని కలెక్టర్ చాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మహబూబాబాద్ ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా సెప్టెంబర్ నెలలో వరద బాధితులకు వారి గ్రామాలను సందర్శించి అత్యవసర సరుకులు, దుప్పట్లు, ఉన్ని దుప్పట్లు, వంట సామాగ్రి, దుస్తులు సకాలంలో అందజేశారని, జిల్లాలో నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమాలపై జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో సరిపడా రక్త నిల్వలు లేవని యువత ముందుకు వచ్చి మరిన్ని రక్త దాన కార్యక్రమాలు నిర్వహించాలని, స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాల వారితో సమావేశం నిర్వహించాలని సూచించారు. గతంలో రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లాకు ఇచ్చిన అవార్డులను, ప్రశంస పత్రాలు ఒక ప్రత్యేక కార్యక్రమంలో అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈసమీక్షా సమావేశంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి.వరప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ నెహ్రూ, కోశాధికారి మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, ఎంసీ సభ్యులు గొర్రె వెంకన్న, విశ్వేశ్వరరావు, డాక్టర్ సీహెచ్.సూర్య కుమారి, న్యాయ సలహా దారు కొండపల్లి కేశవరావులు పాల్గొన్నారు.

అమిత్‌షా దిష్టి బొమ్మ దగ్ధం

నవతెలంగాణ-మరిపెడ



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను భారత పార్లమెంట్ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై తక్షణమే ఆయనను బర్తరఫ్ చేయాలని, అతనిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ బంగ్లా బస్టాండ్ సెంటర్‌లో కార్యకర్తలు నిరసన చేపట్టారు. అమిత్ షా ఖబడ్దార్ అంబేద్కర్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఈ దిష్టిబొమ్మ దగ్ధంలో మండల నాయకులు బాణాల రాజన్న, కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, బాణాల ఎలయ్య, అరజయ్య, వెంకన్న, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మాజీ ఎంపీ కవిత సంఘీభావం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మాజీ ఎంపీ కవిత సంఘీభావం ప్రకటించారు. శనివా రం దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. తెలంగాణలో 33 జి ల్లాలలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి మాట ప్రకారం రెగ్యులేషన్ చేస్తానని చెప్పారని, కాబట్టి రాజకీయాలకు పోకుండా 19వేల మంది సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరేషన్ చేసి వారి జీవితాల్లో వెలుగు నింపాలన్నారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న, కేజీబీవీల ఎస్‌వోలు, సమగ్ర శిక్ష ఉద్యోగుల అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

కంటి ఆసుపత్రిలో రికార్డులు సమర్పించాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమీలరావు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని కంటి ఆసుపత్రుల రికార్డులను, పేషంట్ల వివరాలు సమర్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమీలరావు అన్నారు. శుక్రవారం స్థానిక మహాలక్ష్మి కంటి ఆసుపత్రి, సూర్య కంటి ఆసుపత్రులను డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమీలరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అధికారి గ్రీవెన్స్ సంబంధించిన నాలుగు కేసుల చికిత్సల వివరాలను అడిగి తెలుసుకుని వారి యొక్క కంటికి సంబంధించిన చూపు ం అంశములపై అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆస్పత్రి రికార్డులను సమర్పించాలని కోరారు. ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ సర్టిఫికెట్స్ మేనేజ్‌మెంట్ సర్టిఫికెట్స్ అన్ని జిరాక్స్ కాపీలను ఆఫీసు ఇవ్వాలని కోరారు. ఈతనిఖీలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ గీత, డాక్టర్ సుధీర్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పిల్లి గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

రైతు భరోసాలు వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-తొర్రూరు

. రాష్ట్రంలోని పంటలు పండిస్తున్న రైతాంగానికి రైతు భరోసా ఇస్తానని చేసిన హామీలు నిలబెట్టుకోవాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షులు ఉడుగుల రాములు అన్నారు. శనివారం తొర్రూరులోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే రెట్టింపు రైతు భరోసాలు ఇస్తానని ఎన్నికలలో వాగ్దానం చేసే అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలతో కాలయాపన చేస్తుందన్నారు. అనంతరం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి జొక్కుల యాకయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ఇంకా పూర్తి కాలేదని, సంచుల కొరత, హమాలీల కొరత, రవాణాలకు లారీల సమస్య ఉండటం వల్ల గత 15 రోజుల నుండి రైతాంగం కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతాంగ సమస్యలపైపోరాటాన్ని తీవ్రతరం చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సంఘం డివిజన్ నాయకులు గద్దల వెంకటయ్య, గజ్జి యాకయ్య, దొడ్ల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

రహదారులను తక్షణమే పునరుద్ధరించి ప్రమాదాలను అరికట్టాలి

నవతెలంగాణ-కొత్తగూడ



ఉమ్మడి మండలంలో ఉన్న ప్రజలు అవసరాల రీత్యా వివిధ పనులకు పట్టణ ప్రాంతాలకు నిత్యం వెళ్తున్న క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. మండల కేంద్రం నుండి నాలుగు జిల్లాలకు కలుపుతూ ఉన్న రహదారులను అధికారులు తక్షణమే పునరుద్ధరించి ప్రమాదారహిత మార్గాలుగా చేయాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

చికిత్స పొందుతూ.. యువకుడు మృతి

నవతెలంగాణ-గార్ల:



ప్రేమించిన యువతి చనిపోయిందని మానసిక వేదనకు గురై పురుగుల మందు సేవించి యువకుడు మృతి చెందిన విషాద సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎస్.కె.రియాజ్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బానోత్ వంశీ (22) గతంలో ఒక యువతిని ప్రేమించగా ఆమె కొద్ది రోజుల క్రితం చనిపోవడంతో అప్పటినుండి మానసిక వేదనకు గురవుతూ జీవితంపై విరక్తి చెంది ఈనెల 19వ తేదిన పురుగుల మందు తాగి స్థానిక ఆంజనేయస్వామి గుడి వద్ద పడి ఉండగా గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు తెలియపరచగా వెంటనే వంశీని చికిత్స నిమిత్తం స్థానిక సిహెచ్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. వంశీ తల్లి బానోతు భద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ఎమ్మెల్యేను బదనాం చేస్తున్న ఎస్సై..!

అక్రమ వ్యాపారాలను వదిలి.. ట్రాక్టర్ యాజమాన్యాలపై బైండోవరా..?
ఎమ్మెల్యే పేరిట అరెస్టులు..
ఉదయాన్నే ట్రాక్టర్ యజమానులను ఠాణకు రప్పించి బెదిరింపులు

నవతెలంగాణ-చిన్నగూడూరు



ఇసుక మాఫియాను నియంత్రించేందుకు చట్టాలకు లోబడి ఉండాల్సిన ఎస్సై నిబంధనలు పేరిట ట్రాక్టర్ యజమానులను ఉదయాన్నే రప్పించి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సామాన్య ట్రాక్టర్ యజమానులు వాపోతున్నారు. ఇసుక తరలించకున్నా ఎమ్మెల్యే పేరు చెప్పి అరెస్ట్ చేయమంటున్నాడని, ఎమ్మెల్యే పేరు ప్రఖ్యాతలను అబాసుపాలు చేస్తున్నాడని ప్రజలు, కార్యకర్తలు ఎస్సై తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే ప్రభుత్వ ఆదాయానికి గండి కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వివిధ సభల్లో పోలీసులకు కోరారు. ఇదే అదునుగా భావించి పోలీసులు అందిన కాడికి వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని దుయ్యబడుతున్నారు.

అక్రమ బైండోవర్లపై నిరసన..

మండల కేంద్రంలోని శనివారం అక్రమ బైండవర్లపై ట్రాక్టర్ యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అరెస్టు చేయమంటున్నాడని చెప్పి ఎస్సై దురుసుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. నిబంధనలకు అనుగుణంగా ఇసుక తోలుతున్నట్లు వారు తెలిపారు.

మరోసారి ఎస్సై ఎమ్మెల్యే పేరు ప్రస్తావిస్తే ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం

ఇసుక మాఫియా వర్గాల నుండి మనీ వసూళ్లకు ఎమ్మెల్యే అరెస్టు చేయమంటున్నారని చెప్పి అక్రమాలకు పాల్పడితే ఎస్పీకి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు.స్థానిక ఎమ్మార్వో ఆదేశాల మేరకు ఇసుక యజమానులను బైండోవర్ చేయాలంటూ చెప్పడంతో విధి నిర్వహణ ప్రకారమే వ్యవహరించామని ఎస్సై ఝాన్సీ వివరణ ఇచ్చారు.

రుణమాఫీ చేయాలని ఆమరణ దీక్ష చేస్తాం

ప్రభుత్వం స్పందించి రైతులందరికి రుణమాఫీ చేయాలి
కురవి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర
అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-కురవి

తెలంగాణ ప్రభుత్వం స్పందించి 2025 జనవరి 26 వరకు రూ.2 లక్షల లోపు ఉన్న రైతులందరికి పంట రుణమాఫీ చేయాలని లేదంటే ఫిబ్రవరి మొదటి వారం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతు ఆమరణ నిరహార దీక్ష చేస్తామని రైతు బేతమళ్ళ సహదేవ్ ప్రకటించారు. ప్రభుత్వం రైతులందరికి పంట రుణమాఫీ చేయాలని కోరుతూ కురవి మండల కేంద్రంలో చేపట్టిన రైతు కన్నీటి దీక్ష శనివారానికి 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రైతులు బేతమళ్ళ సహదేవ్, భూక్య మంగీలాల్ నాయక్, మిర్యాల శ్రీనివాస్, నూతక్కి సాంబశివరావులు కురవి శ్రీవీరభద్రస్వామి ఆలయ సెంటర్ నుండి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలని కోరారు. స్పందించిన అదనపు కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈపాదయాత్రకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సీహెచ్.శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు కుర్ర మహేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమానాయక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామెల్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆంగోతు చందులాల్, సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షులు సురేష్‌నాయక్, గిరిజన వికలాంగుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రాందాస్ నాయక్, ఎన్‌పీఆర్‌డీ మాజీ రాష్ట్ర నాయకులు సయ్యద్‌ఖాజా, పలువురు రైతులు, జర్నలిస్టులు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు, ప్రజా సంఘాల నాయకులు, పలు పార్టీల నాయకులు, మేధావులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులు అవలంభించాలి

నవతెలంగాణ-గార్ల:



మిర్చి పంటలలో నల్ల తామర పురుగులను నివారించుకోవడానికి మేలైన యాజమాన్య పద్ధతులు అవలంభించాలని జిల్లా ఏడీఏ అజ్మీర శ్రీనివాస్ కోరారు. మండలంలోని ముల్కనూరు గ్రామంలో శనివారం వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో మిర్చి పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈదశ లో మిర్చి పూత కాతను కాపాడుకోవడానికి జాగ్రత్తలు పాటించాలన్నారు. జిగురు పూసిన పసుపు, తెలుపు, నీలి రంగు అట్టలను ఎకరానికి 20 చొప్పున అమర్చుకోవాలని తామర పురుగు ఉధృతికి ఫ్లూమెటమిడే 0.8 మిల్లీలీటర్ ను ఒక లీటర్ నీటికి 5 మిల్లీలీటర్ల వేప నూనెతో కలిపిగాని లేదా బ్రూఫ్లానిలిడేతో కాని స్ప్రే చేయాలని పై పాటుగా పోటాష్‌ను 18 కేజీలు యూరియా, 25 కేజీ లతో కలిపి వేయడం వలన మొక్కలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. పూత కాత నిలవటానికి సూక్ష్మ పోషకాలు పిచికారీ చేయాలని మల్టీకే గాని, పాలిఫీడ్ గాని, ఆగ్రోమిన్ మాక్స్‌ను పిచికారీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎవో కె.రామారావు, ఎఈవో మేఘన, రైతులు ఉన్నారు.

ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



18ఏండ్లుగా ఏఎన్ఎంల వత్తిలో వైద్య సేవలు అందించిన అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగ పోరాట సంఘం నాయకురాలు రైనాకుల సునీత అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గల జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ...ప్రభుత్వాలు మారినా తమ కష్టాలు తీరడం లేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సమస్య తీరుతుందని అనుకుంటే సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు వ్రాత పరీక్షను రద్దుచేసి, సీనియార్టీ ప్రకారం వారు పని చేస్తున్న ప్రాంతాలలో రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు దీన సదాలక్ష్మి, విజయ, శ్యామలత, విజయ పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-ములుగు



టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో టిఎన్జి వోస్ భవన్‌లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పోలురాజు మాటా్లడుతూ శాంతి, అహింసా ప్రతి రూపమైన యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ పండుగను ఉద్యోగులతోకలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, కేక్ కట్ చేసి క్రైస్తవ మతస్తులందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రావు, ములుగు సిటీ యూనియన్ కార్యదర్శి ప్రదీప్, శ్రీవాణి జైసింత, కవిత ప్రనూష, స్నేహ, రవళి, టిఎన్ న్యూస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నవతెలంగాణ-గణపురం



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల గణిత అధ్యాపకులు రాం బాబు, రమేష్, సదానందం ఆధ్వ ర్యంలో నిర్వహించిన వేడుకలలో ప్రధానో పాధ్యాయుడు దేసు సతీష్ కుమార్ రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, శ్రీనివాస్, దేవేందర్, సత్యనారాయణ, ముస్తాఖ్, హేమలత, పీడి సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు సుధారాణి, సరితాదేవి, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు మడక మధు ఆధ్వర్యంలో గణిత శాస్త్ర ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం ఎంఈఓ ప్రకాష్‌బాబు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవన విధానం గురించి తెలియజేస్తూ మానవుని నిత్యజీవితంలో గణిత శాస్త్రం అనేది ప్రాముఖ్యత వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓలి పాషా, శీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో ఏకాగ్రత పెంపు

హార్ట్‌ఫుల్ నెస్ మెడిటేషన్ సంస్థ కోఆర్డినేటర్ సుధాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ధ్యానం ద్వారా ఏకాగ్రత సాధించవచ్చు అని హాట్ ఫుల్ మెడిటేషన్ సంస్థ కోఆర్డినేటర్ చెరుకుపల్లి సుధాకర్, ఫ్రీ సిస్టర్ మాధవిలు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ సంస్థ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులకు ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు నిర్వ హించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్స్ మాట్లాడుతూ... ధ్యానంతో ఏకాగ్రత సాధించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు తెలిపారు. నేటికాలంలో గురుకుల పరుగుల జీవితాలలో మనశ్శాంతి కరువై మానసిక ఒత్తిడిలకు గురవుతున్నారని, ధ్యానం ద్వారా అచలంచెలు ఆలోచనలను పూర్తిగా కట్టడి చేసి ఉత్తమ ఫలితాలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మెడిటేషన్ సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబపై ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆయన తమ్ముడు శ్రీనుబాబుపై గీత అర్థ రహితమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండెల సత్తమ్మ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ శ్రీధర్‌బాబు, శ్రీను బాబు అంటే ఈ మారు మూల ప్రాంతాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన సూర్య చంద్రులు అని, వాళ్లను విమర్శించడం అంటే నిన్ను నువ్వు విమర్శించుకు న్నట్లేనని హితవు పలికారు. దక్కన్ సిమెంట్ కంపెనీ భూముల్లో శ్రీనుబాబుకు వాటా ఉందని ఆరోపించడం విడ్డురంగా ఉందన్నారు. ఇలాంటి పిచ్చికూతలు కూస్తే మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గోస్కుల భాగ్య కుమ్మరి సారక్క, కుదురుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలు కుమ్మరి ఎల్లక్క, ఎడపల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలు కుమ్మరి లక్ష్మి, ఉపాధ్యక్షురాలు కుమ్మరి పోసక్క, మండల ఉపాధ్యక్షురాలు చింతకుంట సరిత, మండల ప్రధాన కార్యదర్శి జ్యోతి, బొమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షురాలు తోడే లక్ష్మి కుర్రి మల్లక్క, బెల్లంకొండ చందన, మధునమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నాయకుల పరామర్శ


నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన నానవేణి కనకలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను శనివారం యాదవ సంఘం మండల అధ్యక్షులు మాధం కొమురయ్యయాదవ్, మండల ప్రతినిధులు పరా మ ర్శించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్య్ర కమంలో యాదవ సంగం మండల ప్రతినిధులు పోతనవేణి ఐలయ్య యాదవ్, తోడేటి కుమార్‌యాదవ్, దాసరి కుమార్‌యాదవ్, కుర్రే మల్లయ్య యాదవ్, (మాజీ సర్పంచ్) ఉద్దమారి మహేష్ యాదవ్, అల్లం ఓదెలు యాదవ్,అల్లం సతీష్, పండుగ అనిల్ యాదవ్, మేకల శ్రీకాంత్‌యాదవ్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి


నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో శనివారం మహదేవపూర్ పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్‌కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనుమాన స్పదంగా ఏమైనా కనిపిస్తే వాటి గురించి వివరాలు అడిగి తెలు సుకున్నారు. వాహన పత్రాలను పరిశీలించారు. నెంబర్ ప్లేటు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అనంతరం గ్రామంలో సెంటర్ వద్ద గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని, రాబోవు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మైనర్లకు బండి ఇవ్వవద్దని సూచించారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సివిల్ పోలీసులు, హెచ్ సి పున్నం, కానిస్టేబుల్స్ కిషన్, చంద్రమోహన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మానవతా దృక్పథాన్ని చాటుకున్న బండ మోహన్

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో శనివారం అత్యవసర సమయంలో ఓ బాధితుడికి ఏబి పాజిటివ్ రక్తాన్ని అందించి మానవతా దక్పథాన్ని చాటు కున్నారు నమస్తే తెలంగాణ స్టాఫ్ ఫోటో గ్రాఫర్ బండ మోహన్. అరుదుగా లభించే ఏబి పాజిటివ్ రక్తాన్ని దానం చేసిన బండ మోహన్‌ను ఆసుపత్రి డాక్టర్లు, బాధితులు తదితరులు అభినందించారు.

ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

నవతెలంగాణ-ములుగు

భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని సందర్భంగా డిసెంబర్ 22ను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగులో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా శనివారం నిర్వహించారు. కళాశాల గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జె శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అధ్యక్షత వహించి శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని కొనియాడారు. అతి చిన్న వయసులో అద్భుత మేధాసంపత్తి కలిగి భారత గణిత శాస్త్ర పరిశోధనలో కీలక భూమిక వహించిన వ్యక్తి రామానుజన్ అని పేర్కొన్నారు.అతనిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని అవలిసించారు. గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శంకర్ మాట్లాడుతూ 1887 డిసెంబర్ 22న తమిళనాడులో జన్మించిన రామానుజన్ గణితంలో అనేక పరిశోధనలు చేసి భారత గణిత శాస్త్రానికి బీజం వేసిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. అతను చేసిన పరిశోధనలు నేటి విద్యార్థులకే కాకుండా పరిశోధకులు కూడా స్ఫూర్తిదాయకంగా నిలిచి ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపాడు. కళాశాల ఐ.క్యు.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. కవిత మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ చేసిన పరిశోధనలు సదా ఉపయోగకరమైనది అని వాటిని అనుసరిస్తూ యువత ముందుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే. సరిత, డాక్టర్ బి. జగదీష్ ఆర్. తేజులత, టి. శ్రీను, మొహమ్మద్ మౌలానా, టి. అనితబీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి. నవీన్, నాన్ టీచింగ్ సిబ్బంది కె, లక్ష్మి, షరీఫా వి. ఐలయ్య ఎస్. రమేష్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో ములుగు జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షుడు, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు సిరుప సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ గణిత వేడుకల కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం శిరుప సతీష్ కుమార్, తోట చంద్రమౌళి,ఎండి జాఫర్ అలీ, ఎండి హమీద్, గైని సతీష్, బై కాని రజిత విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో... మండలంలోని నర్సాపూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా గణిత ఉపాధ్యాయులు ఏళ మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులుచే గణిత ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బద్దం లక్ష్మారెడ్డి, ఠాకూర్ మంజుల, కవిత, విమల, వంక సాంబయ్య, మేర్గు యాకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో



శనివారం గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సాయిబాబా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థినిలు అంకెలతో గణితంలో ముగ్గులు నిర్వహించారు. ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర గొప్పదనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు అంజలి యుగేందర్, జోహార్ లాల్, సుతారి రమేష్, కొక్కెర రమేష్, మ్యాట్రిన్ యాప సుమలత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండలంలోని చల్వాయి మోడల్ స్కూల్లో గణిత దినోత్సవం పురస్కరించుకుని శనివారం గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల విద్యాధికారి డిజి దివాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ డి హరిత పాల్గొని నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాథమెటిక్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, మ్యాథమెటిక్స్ క్విజ్, మ్యాథమెటిక్స్ ఎగ్జిట్ ప్రెజెంటేషన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పందు కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల కర్లపల్లిలో జాతీయ గణిత దినోత్సవం శ్రీనివాస రామానుజన్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. మ్యాథ్స్ డే పురస్కరించుకుని పాఠశాల లోని విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర పై వ్యాస రచన, డ్రాయింగ్, వక్తృత్వ మరియు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు వార్డెన్ మల్లయ్య బహుమతులను ప్రధానోపాధ్యాయులు గాంగు నాయక్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయుడు పెనక వెంకటేశ్వర్లుని ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చందర్ సింగ్, సాంబయ్య, నాగేశ్వరరావు, తేజ్య, సమ్మయ్య, సంగులాల్, దయానందరావు, గోవర్ధన్, రామాంజయ్య, సారయ్య, జవహర్‌లాల్, నర్సయ్య, రమణి, ఆదిలక్ష్మి, వార్డెన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పస్రా ఉన్నత పాఠశాలలో...

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు వ్రన్నాల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్పీడ్ మ్యాథ్స్, క్విజ్, గణిత సామాగ్రి తయారీ, రంగోలి, గణిత ప్రయోగశాల పరిశీలన, గణిత పదజాల పోటీ, వేగంగా ఎక్కాలు రాయడం, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధ్యానంతో మానసిక సమస్యలు దూరమవుతాయని, చెడు అలవాట్లకు దూరంగా మానసిక ఒత్తిడి లేకుండా మంచి క్రమశిక్షణతో చదువుల్లో రాణించడానికి అవకాశం ఉందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చేతుల మీదిగా విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందించి, అభినందించారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు కె.జయశ్రీ, కె.చంద్రారెడ్డిలతో పాటు ఉపా ధ్యాయులు కె జ్యోతి, డి.సమ్మయ్య షేక్ హాజీ నూరాని, ఎం హేమలత, జి. కనకయ్య, రాజయ్య, జి.శారద, లక్ష్మి రవికుల శేఖర్, నరేందర్, పీహెచ్ వెంకటేశ్వర్లు, రామరాజు, ఝాన్సీ పాల్గొన్నారు.

మంగపేట : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి పురస్కరించుకొని శనివారం మండలంలోని రాజుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణిత దినోత్సవ మేళను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోత్ బాలాజీ అధ్యక్షతన పాఠశాల గణిత ఉపాధ్యాయ విభాగం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి. మేనక, తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా భద్రయ్యలు హాజరై పదవ తరగతి విద్యార్థి కర్రీ గౌరీ శంకర్ మట్టితో రూపొందించిన శ్రీనివాస రామానుజన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.విద్యార్థులకు స్పీచ్ వ్యాసరచన క్విజ్ రంగోలి మ్యాథమెటిక్స్ ఎగ్జిబిట్స్ పాటలు మొదలైన విభాగాలలో పోటీలను నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు ఎంఈఓ మేనక బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయంలోని కత్తి గూడెం, దోమెడ , రాజుపేట, సంఘంపల్లి మరియు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, గాంధీ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

నవతెలంగాణ-చిట్యాల

పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ని అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి పదవితో పాటు బిజేపి పార్టీ నుండి తక్షణమే తొలగించాలని అంబేద్కర్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం హోంశాఖ మంత్రి పదవిలో ఉండి అంబేద్కర్‌ను అవహేళన చేస్తూ మాట్లాడడం సిగ్గు చేటన్నారు. పదే పదే అంబేద్కర్ అని ఎన్నిసార్లు స్మరించుకుంటరు ఆ పేరుకు బదులు



ఏదో ఒక హిందూ దేవుళ్లను స్మరిస్తే ఏడు జన్మలకు స్వర్గం దక్కుతుందని హేళనగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ కార్య్రక మంలో సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గన ైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్, మాసు రమేష్, నేరేళ్ల సమయ్య, పాముకుంట్ల చందర్ గుర్రపు తిరుపతి గడ్డం సదానరుధం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొల్లూరి అశోక్, దూడపాక శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను హేళనగా మాట్లాడిన కేంద్రం హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రపంచ దేశాలకు దిక్సూచిలా రాజ్యాంగ రచన చేసిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్‌ను అవమానించడం అమిత్‌షా, అహంకారానికి నిదర్శనమని, ప్రజా స్వామ్య బద్దంగా ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అమిత్‌షా ప్రజాస్వామ్య దేశంగా రాజ్యాంగ పీఠికను అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించినట్టేనని, వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు ఆమోదయోగ్యంగా..

రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

తహసీల్దార్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-వాజేడు

జాతీయ రహదారి విస్తరణ పనులలో షాపులు,ఇల్లు కోల్పోయిన పేదలకు న్యాయం చేయాలని, పునరావాసం కల్పించకుండా తొలగించడం సరైనది కాదని, రాజకీయ ఒత్తిళ్లకు, డబ్బు పలుకుబడికి తలొగ్గి రోడ్డు విస్తరణ పనుల్లో ఏకపక్షంగా పేదలకు అన్యాయం చేయడం సరింది కాదని శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డిప్యూటీ



తాసిల్దార్ రాహుల్‌చంద్రవర్మకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్, బచ్చల కృష్ణ బాబులు మాట్లాడుతూ జగన్నాధపురం నుంచి చెరుకూరు వరకు జాతీయ రహదారి విస్తరణ పనులలో పేదలు మధ్యతరగతి ప్రజల షాపులు ఇళ్లను మాత్రమే తొలగించి, డబ్బు రాజకీయ పలుకుబడి కలిగిన కొంతమంది ఇళ్లను తొలగించకుండా, వారి ఇళ్లను జాతీయ రహదారి విస్తరణ పనుల్లోకి రాకుండా, మరోపక్క ఎక్కువ భాగం తొలగిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ కూలీల ఇల్లు తొలగిస్తూ వారికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించకపోవడం దారుణమన్నారు. రోడ్డు విస్తరణ పనులపై పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి బాధితులకి అందరికీ ఆమోదయోగ్యంగా విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల, ప్రజలను బాధితులను సమీకరించి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జజ్జరి దామోదర్, కృష్ణ బాబు, నాగేశ్వరావు పాల్గొన్నారు.

రాంపట్నం గుత్తికోయ గూడెంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కొడిశెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల రాంపట్నం అనే గుత్తి కోయగూడెంలో డిస్టిక్ ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ ఆదేశాల మేరకు శనివారం ఎంసిహెచ్ వైద్యాధికారి శ్రీజ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గుత్తి కోయ గూడెంలో 32 మందికి సికిల్ సెల్ ఎనీమియా వైద్య పరీక్షలు



నిర్వహించగా ఒక్కరు పాజిటివ్ కేసు నమోదు అయినట్లు తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన బిపి షుగర్, గర్భిణులకు పరీక్షలు కూడా నిర్వహించారు. మొత్తం 43మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలను పరిష్క రించుకోవచ్చు అన్నారు. కిడ్నీ గుండె సమస్యలను ఎప్పటికీ నిరీక్షణ చేయ కూడదన్నారు. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉంచుకోవడానికి సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాలి పద్మ, ఫార్మసిస్ట్ సిద్ధిబోయిన వెంకట్, ల్యాబ్ టెక్నీషియన్ పందు నర్సింగరావు, హెల్త్ అసిస్టెంట్ సీతారాం, అనురాధ, ఆశా ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీ

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం పోలీస్ స్టేషన్‌ను డి.ఎస్.పి నాలువాల రవీందర్ శని వారం వార్షిక తనిఖీలు నిర్వ హించారు. ఇందులో భాగంగా ములుగు డిఎస్పి పోలీస్ స్టేషన్ పరిసరాలను, భవనమును పరిశీలించారు. గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల గురించి విద్యాసంస్థలలో, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రత కోసం మహిళా చట్టాలు, మహిళల స్వీయ భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించి ఎస్సైకి పలు సూచనలు చేసి స్టేషన్కు వచ్చిన వారిని మర్యాదపూర్వకంగా చూసి వారి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆహారోత్సవ వేడుకలు

ప్రధానోపాధ్యాయులు సోలం కష్ణయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రతి నెల, మూడు లేదా నాలుగు శనివారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నారు. ఒక్కో నెల ఒక్కో అంశంపై ఈ సమావేశాలు జరుగు తున్నాయి. ఇందులో భాగంగా ఈ శనివారం నేడు "మన బడిలో తెలంగాణ ఆహారోత్సవం" పేరిట నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశించింది. ఇందులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఇందిరా నగర్ ప్రైమరీ పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు సోలం కష్ణయ్య ఆధ్వర్యంలో ఆహారో త్సవం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు హాజరై, మన బడి లో తెలంగాణ అహరోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు.



అనంతరం తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు పండ్లు కూరగాయల్లో ఉండే పోషకాలపై అవగాహన కల్పించారు. పాఠశాలల్లో ఒకసారి కూడా పేరెంట్స్ సమావేశాల్లో రాని తల్లిదండ్రులను ఈ సమావేశానికి వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సోలం కృష్ణయ్యలు మాట్లాడుతూ.. విద్యార్థి దశలో పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఎదుగుదల



మెరుగ్గా ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు తెచ్చిన ఆహారం ప్రత్యేకత, ఉపయోగించిన పదార్థాలు, తయారీ విధానం, పోషక విలువల గురించి తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రనగర్ పాఠశాల విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని అన్ని పాఠశాలలో కూడా తెలంగాణ ఆహార ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ధాన్యం కొనుగోలు చేయక రైతుల ఇబ్బందులు

పట్టించుకోని ప్రభుత్వం,అధికారులు

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ-ములుగు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలు అంతా ఇంతా కాదని వారిని పట్టించుకోనే నాథుడే కరువయ్యాడని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని కనాయి గూడెం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులు స్వామి రావు,అమర్ సింగ్,మేకల



కుమార్,రఘు, ఇతర నాయకులతో కలసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లా డుతూ కొనుగోలు కేంద్రాన్నికి ధాన్యం తీసుకువచ్చి రోజులు గడుస్తున్న అధికారులు కన్నెత్తి కూడా చూడలేదు అని మొదట్లో వచ్చిన అధికారులు తరుగు తీసివేయ్యం అని చెప్పి,కానీ రైస్ మిల్లర్లు 5 నుండి 7 కిలోల తరుగు తీస్తారు అనగా రైతులు ఆందోళన పడి కొనుగోలు కేంద్రాలను ఉండగా అటు వాతావరణంలో వచ్చే మార్పులతో ఉదయం మంచుతో సాయంకాలం వాన జల్లుతో పంట తడిసి తూకంలో ఇబ్బందులు వస్తున్నాయని వాపోయారు. ఎలాంటి షరతులు పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవరనేని స్వామిరావు, భుక్య అమర్‌సింగ్, అంగోత్ రవి, సరిత, అజ్మీరా లక్ష్మణ్, రాజు, నారాయణ, లక్ష్మి, చాందిభాయి, భానోత్ శిరీష, లక్ష్మి, మేకల కుమార్,గొంది దాసు రైతులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు తగవు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రోజులుగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధన కోసం ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేసి అక్రమ అరెస్టు చేయడాన్ని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. పేదల ప్రజల కోసం చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం ఏ రకంగా అణచివేస్తున్నా ప్రజల తరుపున పోరాడుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్, జిల్లా ప్రధాకార్యదర్శి కండె రవి,జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్, మండల నాయకులు కుర్రి స్వామినాథన్, బండారి దశరథ్, మోకిడి అశోక్, ప్రసాద్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల అర్థనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె 12వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా శనివారం వినూత్నంగా అర్ధనగ్న ప్రదర్శన చేసి తమ సమస్యలు పరిష్కరించాలని తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఆ లోపు పే స్కేల్, ప్రభుత్వ ఉద్యోగుల వలె సిసిఎల్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేయాలని, పిటిఐలకు 12 నెలల వేతనం, ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 5లక్షలు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షులు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు రాజేశ్వరి, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, దేవేందర్, వెంకటేశ్వర్లు, నీలంబాబు, సుబ్బారెడ్డి, రజిత, అనిత, కళ్యాణి, ఈశ్వరి, చందన, స్పెషల్ ఆఫీసర్లు భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్విని, వెంకటలక్ష్మి, లలిత, ఉమాదేవి, ప్రతిభ, శాంత, విజయలక్ష్మి, రమణి పాల్గొన్నారు.

నిర్ణీత గడువులో సెమినార్ పత్రాలు సమర్పించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిర్ణీత గడువులో సెమినార్ పత్రాలను సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ, పరిశోధన సంస్థ ఎస్‌సిఈఆర్‌టి ఆధ్వర్యంలో మన ప్రపంచంలో సైన్స్ అనే అంశంపై సైన్స్ సెమినార్‌ను ఉపాధ్యాయ అధ్యాపకులు, ఉపాధ్యాయులకు నిర్వహించనుందని శనివారం జిల్లా విద్యాశాఖాధికారి యం.రాజేందర్ తెలిపారు. 28 ఫిబ్రవరి, 2025న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు ప్రపంచంలో సైన్స్, సైన్స్ యొక్క బోధనా సాధనంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చర్య ప్రభావం, ఎకోలాజికల్ బ్యాలెన్స్. స్కూల్స్‌లో సస్టైనబుల్ ఎకో సిస్టమ్ మేనేజ్‌మెంట్ కోసం వ్యూహాలు,విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆహార విద్య. ఉపాధ్యాయుల పాత్ర, సైన్స్‌లో విద్య ప్రమాణాలను మెరుగుపరచడానికి, శాస్త్రీయ మార్గాలు,హోమ్ కెమిస్ట్రీ నేర్చుకునే సాధనాలు కొత్త కొత్త బోధన పద్ధతులతో వినూత్న బోధనవిధానాల అంశాలపై రాష్ట్రస్థాయి సెమినార్ కోసం, సైన్స్ ఎడ్యుకేషన్‌తో అనుబంధించిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ అధ్యాపకులు, క్షేత్రస్థాయి కార్యదర్శులు ఎన్జీవోల నుండి సెమినార్ పత్రాలు ఆహ్వానించబడ్డాయని, సెమినార్ పత్రాల జనవరి 20, 2025లోగా సమర్పించాలని కోరారు. పూర్తి సమాచారం కొరకు జిల్లా సైన్స్ అధికారి బి స్వామి 8555045517 సంప్రదించాలని తెలిపారు.

అధైర్య పడొవద్దు.. అండగా ఉంటాం

మాజీ జెడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొవద్దు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తాడిచెర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఇందారపు మల్లేష్, పెద్దతుండ్ల గ్రామానికి చెందిన జక్కుల బతుకమ్మ మృతి చెందారు. మృతుల కుటుంబాలను శనివారం పరామర్శించి అధైర్య పడొవద్దు, బీఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో రావుల (కెవడ)మొగిలి, యాదగిరిరావు, జక్కుల వెంకటస్వామియాదవ్, జక్కుల లక్ష్మన్,నారా రమేష్, మంథని సమ్మయ్య పాల్గొన్నారు.



చదరంగం విజేత గుకేష్‌కు అభినందనలు

నవతెలంగాణ-మహదేవపూర్

అంతర్జాతీయ చదరంగం విజేత దొమ్మరాజు గుకేష్‌కు జనసేన పార్టీ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గం నాయకులు కాల్వ రాజశేఖర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 18ఏండ్ల వయస్సులో చదరంగంలో ప్రపంచ విజేతగా నిలవటం దేశానికే గర్వ కారణమన్నారు. యువత ఇలాంటి వారిని స్పూర్తిగా తీసుకుని వారు ఎన్నుకున్న రంగాలలో విజేతలుగా రాణించాలని కోరారు.

మహిళల ఆత్మరక్షణ కోసం కరాటే తోడ్పాటు

జిల్లా యువజన క్రీడల అధికారి తులా రవి

నవతెలంగాణ-ములుగు

మహిళలకు ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి తులా రవి అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గిరిజన భవన్‌లో సీఎం కప్ -2024 క్రీడల్లో భాగంగా కరాటే పోటీలను కరాటే క్రీడల కన్వీనర్ అజ్మీరా రాజునాయక్‌తో కలిసి ప్రారంభించారు.ఇందులో విజేతలుగా నిలిచిన 21 మందిని జిల్లా నుండి రాష్ట్రస్థాయి క్రీడలకు పంపనున్నట్లు తెలిపారు.

విగ్రహాలు పెట్టనివ్వరు..స్తూపం నిర్మించరు..

నీటి మూటలుగా 'కాకులమర్రి' మాటలు

దశాబ్దం గడిచినా అతి గతి లేని నిర్మాణ పనులు

నవతెలంగాణ-మంగపేట





తెలంగాణ అమర వీరుల త్యాగాలు మరిచారేమో వారి ఆశయాలు బీఆర్ఎస్ నాయకులకు నేడు రుచించడం లేదేమో వారి స్ఫూర్తి దీప్తి మనకెందుకులే అనుకుంటున్నారేమో పాపం. అందుకే ఆ ఆశయ మూర్తుల త్యాగాలకు చిహ్నమైన స్థూపం కూలి దశాబ్దం దాటినా నేటికీ నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఆ సదాశయుల స్వరాష్ట్ర కాంక్ష నెరవేరి కూడా దశాబ్దం గడిచింది. రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ పాలనలో స్తూపం నిర్మించలేక పోయారు. రూప నిర్మాణం విషయంలో ఆ పార్టీ నాయకుల మాటలు కల్లలు గానే మిగులుతాయనే సందేహంలో ఈ ప్రాంత ప్రజలు ఉన్నారు. అమరుల త్యాగచిహ్నమయిన స్థూప నిర్మాణంపై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం..

ఏటూరునాగారం-బూర్గంపహాడ్ ప్రధాన రహదారిలో మల్లూరు హేమాచల క్షేత్రానికి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం రామాలయానికి ఆ దారి గుండానే వెళ్లాలి. అయితే ఆ ప్రదేశం ఆకర్షణ నీయంగా నిలుస్తూ జాతికి గౌరవాన్ని తెచ్చిన మహనీయుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనను పలువురు సామాజిక కార్యకర్తలకు రాజకీయ ప్రముఖులకు కలిగిస్తుంది. అయితే ఆ ప్రదేశంలో విగ్రహాన్ని ఏర్పాటు చేద్దామని కొంత మంది చేసిన ప్రయత్నాలు ప్రతిసారి విఫలమవుతున్నాయి. అందుకు కారణం దశాబ్ద కాలం క్రితం ఆ ప్రదేశంలో తెలంగాణ అమర వీరుల స్తూపం ఉండేది. కాగా ఆ స్తూపం ఓ లారి ప్రమాదంలో కూలి పోయింది. నాటి నుండి నేటి వరకు ఆ ప్రదేశంలో ఎవరు విగ్రహాన్ని పెట్టే ప్రయత్నం చేయలేదు. చేసినా బీఆర్ఎస్ నాయకులు అడ్డు కుంటున్నారే కానీ అమర వీరుల స్తూపాన్ని నిర్మించడం లేదు. తెలుగు వారికి ఖ్యాతిని తెచ్చిన మహా నటుడు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కొందరు రెండుసార్లు ప్రయత్నించగా ప్రతిఘటించిన నాయకులు ఆ తరువాత స్థూప నిర్మాణం ఊసైన ఎత్తక పోవడం గమనార్హం. ఈ క్రమంలోనే గత ఆరు నెలల క్రితం 2024 జూన్ నెలలో కొందరు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా వారిని స్థానిక బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. కాగా ఈ విషయంలో ఎన్టీఆర్ అభిమానులు తగ్గకపోవడంతో 2024 జూన్ 20న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు మండలానికి వచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన ప్రదేశాన్ని పరిశీలించారు. కాగా ఆ సమయంలో అక్కడే ఉన్న ఎన్టీఆర్ అభిమానులు తెలంగాణ అమరవీరుల స్తూపం నిర్మించండి లేదా విగ్రహమైనా పెట్టనివ్వండని అడిగారు.దానికి స్పందించిన కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తామని అయితే అందుకు మరొక ప్రదేశం చూసుకోవాలని కోరారు. గతంలో ఇక్కడ తెలంగాణ అమరవీరుల స్థూపం ఉండేది కనుక అమరుల త్యాగాలను మర్చిపోకుండా ఉండేందుకు ఇక్కడ త్వరలో స్తూప నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కాకులమర్రి లక్ష్మణ్‌బాబు సమాధానంతో ఎన్టీఆర్ అభిమానులు విగ్రహ ఏర్పాటుకు మరో చోటు చూసుకొని తాజాగా ఆ ప్రాంతంలో విగ్రహ నిర్మాణానికి ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. కాగా నాటినుండి నేటి వరకు తెలంగాణ అమరవీరుల స్థూప నిర్మాణంకు సంబంధించి బీఆర్ఎస్ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. జిల్లా అధ్యక్షుడి హోదాలో ఉండి లక్ష్మణ్‌బాబు చెప్పిన మాటలు నీటి మూటలేనా అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. తెలంగాణవాదం అమరవీరుల త్యాగాలు ప్రధాన అంశాలుగా రెండు పర్యాయాలు రాష్ట్రంలో అధికారం వెలగబెట్టిన బీఆర్ఎస్ మండలంలో అమరుల స్థూపం నిర్మించకపోవడం ఏంటనే ప్రశ్నలు ప్రజలు లేవనెత్తుతున్నారు. సభల్లో, సమావేశాల్లో అమరుల త్యాగాల గురించి గొప్పగా మాట్లాడే నాయకులు స్తూపనిర్మాణంలో ముందుకు రాకపోవడం విడ్డూరంగా ఉందని అంటున్నారు. ఎవరైనా ఆ ప్రదేశంలో విగ్రహం ఏర్పాటు చేస్తామంటేనే తెలంగాణ అమరవీరుల త్యాగాలు అమరుల స్తూపనిర్మాణం బీఆర్ఎస్ నాయకులకు గుర్తుకు వస్తుందని, లేకపోతే ఆ సంగతే వారికి గుర్తుండదని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత నాయకులు స్పందించి తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మహిళా హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-ములుగు



వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బాలలు, మహిళా హక్కుల పరిరక్షణ చట్టాలపై జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ పి రమాదేవి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ ఎన్ స్వప్న మాట్లాడుతూ బాలికలు స్వేచ్ఛగా ఎదగాలని, వారు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఎదగాలని చెప్పారు. అనంతరం బేటీ పడావో-భేటీ బచావో కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం జిల్లా బాలల పరరక్షణ విభాగం ఔట్ రీచ్ వర్కర్ ఎన్ స్వర్ణలత మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ చట్టాలు, చైల్డ్ హెల్ప్ లైన్ -1098గురించి, మహిళా సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్సియల్ లీటరసీ శిరీష మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా బాలికలు, మహిళలకు అందిస్తున్న వివిధ ఆర్థిక స్వావలంబన పథకాలను గురించి వివరించారు. అలాగే భరోసా సిబ్బంది స్వర్ణలత, తిరుమలలు పిల్లలకు సైబర్ క్రైం, పిల్లలపై లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ సర్వర్ అహ్మద్ , ఉపాధ్యాయులు ఎం సుమన్, అంగన్వాడీ టీచర్లు కి సరోజన, డి సబితా, ఆశ వర్కర్ పి రాజ్య లక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఆడియో సిస్టం బహుకరణ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ఎంపీయూపీఎస్ కొత్తబెస్త గూడెం పాఠశాలకు ఆ పాఠశాల హిందీ ఉపాధ్యాయిని బి రమాదేవి కుటుంబ సభ్యులు శనివారం నూతన ఆడియో సిస్టం బహుకరించారు.ప్రార్థన గీతాన్ని జాతీయ గీతాన్ని ఆలపించడానికి విద్యార్థులకు అనువుగా ఉంటుందని ఆడియో సిస్టంను రమాదేవి కుటుంబ సభ్యుడైన డిఎస్‌ఓ డా.శ్రీనివాస్ కోరిక మేరకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా భద్రయ్య ఎంఈఓ మేనకకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాశాఖ అధికారిని పి మేనక మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు రమాదేవి వారి కుటుంబ సభ్యులు సహకరించడం అభినందనీయమని తెలిపారు.



రైతులకు చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అన్నంపల్లి గ్రామ సమీపంలోని పంటపొలాలలో రైతులనుద్దేశించి శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ సాగునిరు విత్తనాల చట్టం గురించి, పురుగు మందుల చట్టం గురించి, రైతుల సాగు చట్టాలు, ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, డిఎల్ఎస్ఏ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడపత్రికలను కాజీపేట మండల విద్యాధికారి బి మ నోజ్‌కుమార్ టీఎస్ యుటిఎఫ్ నాయ కులతో కలిసి మండల విద్యా వనరుల కేంద్రం లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు చుంచుకాల లింగారావు,కె సదానందం మాట్లాడుతూ విద్యవైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో డిసెంబర్ 28, 29,30 తేదీలలో జరుగుతున్నాయని ఇట్టి మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో లోతైన చర్చజరుపబోతున్నామని తెలిపారు. ఈ మహాసభలకు మొదటిరోజు 28వ తేదీన ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, డాక్టర్ కె శ్రీనివాస్, కుమారి అయిషీ గోష్ లు వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారు. సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ బి బ్రహ్మచారి,మండల అధ్యక్షులు వి రాజేంద్రప్రసాద్, మండల బాధ్యులు అఫ్జల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్ల పద్మావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట మండలం సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల నందు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్ ను నూతనంగా ఏర్పాటు చేయగా శనివారం ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా హాజరై ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సహకారంతో సాప్ ఇండియా,ఏడునెట్ ఫౌండేషన్ తల్లా పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ని ఎంచుకోనీ తెలంగాణ రాష్ట్రం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్ ఏర్పాటు చేశారు, సుమారు 25 లక్షల రూపాయల విలువైన స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఎక్విప్‌మెంట్ స్పాన్సర్ చేయడంతోపాటు సిబ్బందికి ఉచితంగా శిక్షణను సంస్థ అందిస్తుంది. ఈ సందర్భంగా శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమకు సిద్ధంగా ఉన్న వర్క్ ఫోర్స్‌ని సష్టించడం, టాస్క్ ద్వారా అందించబడిన ప్రతి సౌకర్యాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని, నైపుణ్యాలను మెరుగుపరుచుకొని తెలంగాణను టాలెంట్ హబ్ గా మార్చాలని ఉద్దేశంతో విద్యార్థులకు తమ సంస్థ ల్యాబ్ ఏర్పాటు చేసిందన్నారు, అనంతరం కళాశాలలో ల్యాబ్ ను ఏర్పాటు చేసినందుకు తాళ్ల పద్మావతి విద్యాసంస్థల తాళ్ల మల్లేశం కళాశాల మేనేజ్మెంట్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డ్యునెట్ ఫౌండేషన్ అఫ్సర్ పాషా, టాస్క్ రీజినల్ మేనేజర్ సుధీర్, టాస్క్, రిలేషన్షిప్ మేనేజర్ టాస్క్ రామకష్ణ, మేనేజర్ టాస్క్ ఫౌండేషన్ డాక్టర్ ఆర్ వేలు, ప్రిన్సిపాల్, డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ చైతన్య , టిపిఓఅజిత్ కుమార్, , హెచ్ ఓ డి శిల్ప అధ్యాపక బందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లిని కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ-నడికూడ



మహిళా సాధికరతే లక్ష్యంగా వారికి స్వయం ఉపాది కల్పన కొరకు గతంలో మాట ఇచ్చిన ప్రకారం పరకాల, దామెర మండలాల గ్రామాలకు చెందిన 650 మంది మహిళలకు పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి, శిక్షణ పూర్తయిన తర్వాత ఈ రోజు కుట్టు మిషన్లు అందజేయడానికి వచ్చిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని, పరకాల మాజీ శాసనసభ్యులు శ్రీ చల్లా ధర్మారెడ్డి ని నడికూడ బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మర్యాధపూర్వకం గా కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), మధారం పి ఎ సి ఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, నడికూడ మండల మాజీ ఎంపీపీ మచ్చ అనసూర్యరవీందర్, మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, సమన్వయ కమిటీ సభ్యులు సుధాటి వేంకటేశ్వర్ రావు, తిప్పర్తి సాంబశివ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి,మాజీ ఎంపీటీసీ అప్పం చేరాలు, కౌకొండ మాజీ ఎంపీటీసీ మేకల సతీష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పోశాల అశోక్, ప్రధానకార్యదర్శి రాసమల్ల మల్లికార్జున్, మండల యూత్ నాయకులు గుడికందుల శివ, దోమ పవన్, తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

బీజేపీవి అసత్య ప్రచారాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



స్మార్ట్ సిటీ అభివద్ధిలో భాగంగా హసన్ పర్తి 66వ డివిజన్ కు కేంద్ర ప్రభుత్వం నుండి 5కోట్ల 80లక్షలు నిధులను మంజూరు చేయించి, వారే తీసుకువచ్చినట్లు బిజెపి పార్టీ అసత్య ప్రచారం చేస్తుందని 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ అన్నారు.శనివారం హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట వద్ద గల అమిత్ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 66వ డివిజన్ కిరణ్ మాట్లాడుతూ హసన్ పర్తికి స్మార్ట్ సిటీ అభివద్ధి కొరకు 66వ డివిజన్ కు విడుదలైన నిధులు వెనక్కి వెళ్లగా, ఆ నిధులను మళ్లీ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య ప్రత్యేక చొరవ చూపి వాటిని తిరిగి తీసుకొచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి వారు తామే ఆ నిధులు తెచ్చామని అసత్యపు ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.గత మూడేళ్ల క్రితమే స్మార్ట్ సిటీ నిధులు విడుదలైనవని, పనులు చేపట్టకపోవడం వల్ల అవి వెనక్కి వెళ్లాయని తెలిపారు.బిజెపి నాయకులు మాత్రం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి డివిజన్ కు నిధులు కేటాయించినట్లు పేర్కొనడం సిగ్గుచేటన్నారు.

66 డివిజన్ లో ఎమ్మెల్యే నాగరాజు వారం రోజుల క్రితం ఈ నిధులకు సంబంధించిన పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. నాలుగేళ్ల కాలంలో డివిజన్ కార్పొరేటర్ చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్ స్వామి,వీసం సురేందర్ రెడ్డి, జన్ను రవి,బల్సుకూరి శ్రీనివాస్, పుల్ల రవి,సాయిని రామరాజు, గొర్రె కిరణ్, బిగుళ్ల సురేష్,తాళ్ల మధు, సాంబయ్య,పెద్దమ్మ నరసింహారావు, పెద్దమ్మ సురేష్,కోడెల మురళి,సంపత్, గొర్రె రమేష్, సంతోష్, శశిలు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

నవతెలంగాణ-ఆత్మకూరు



పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామ బిఆర్ఎస్ నాయకులు నిమ్మల రాజు తండ్రి సాంబయ్య కొద్దిరోజుల క్రితం మతి చెందారు.విషయం తెలిసిన చల్లా ధర్మారెడ్డి శనివారం సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సాంబయ్య కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మాజీ వరంగల్ ఏఎంసీ మార్కెట్ చైర్మన్ వెంకన్న, కొత్తగట్టు మాజీ సర్పంచ్ బోల్ల నరేష్, దామెర బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గండు రాము, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేస్తూ శుక్రవారం సీపీఐ(ఎం)పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ తరవునుంచి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఎసి చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోధ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల్లో 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేస్తున్నారు రెగ్యులరైజేషన్కు అన్ని అర్హతలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే వేతనాలు చెల్లిస్తున్నారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను ఏ విధంగా రెగ్యులరైజ్ చేశాలో, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసు కూడా లిరెగ్యులరైజ్ చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, మా రెగ్యులరేషన్ ఆలస్యం అయితే తక్షణమే మాకు యూజీసీ సెవెంత్ పే ప్రకారం బేసిక్, డిఎ, హెచ్‌ఆర్‌ఎతో పాటు మూడు శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని మీరు ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ఉమ్మడి జిల్లా నగర సమగ్రాభివృద్ధికి మేధావుల సదస్సు

నవతెలంగాణ-నక్కలగుట్ట

ఉమ్మడి వరంగల్ జిల్లా, వరంగల్ నగర సమగ్రాభివద్ధిపై హరిత హెూటల్ హనుమకొండ లో ఫోరం ఫర్ బెటర్ వరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లా మేధావుల సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు సుధాకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ వరంగల్ నగరం, ఉమ్మడి జిల్లా అభివద్ధి పరిస్థితిని గణాంకాలతో వివరించారు. నగర అభివద్ధిపై ఫోరమ్ ఫర్ బెటర్ వరంగల్ విజన్ డాక్యుమెంట్ను విడుదల చేశారు. హైదరాబాద్ కు దీటుగా వరంగల్ నగర అభివద్ధికి అన్ని అనుకూలతలు ఉన్నాయని నగరాన్ని జీవనయోగ్యంగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఉపాధి కల్పన కేంద్రంగా, ఆర్థిక చోదక శక్తిగా తీర్చిదిద్దా ఆవశ్యకతను వివరించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా, నగర అభివద్ధికి ప్రజాప్రతినిలంతా సమిష్టిగా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. గత పదేళ్లలో వరంగల్ నగరం చాలా వెనుకబడిందని కొత్తగా ఏర్పడిన సిద్దిపేట వంటి జిల్లాలు వరంగల్ కంటే అభివృద్ధి చెందాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా, నగర పురోగతికి జిల్లా పౌర సమాజం , మేధావులు నగర అభివృద్ధికి ఎప్పటికప్పుడు తగిన సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు.మాజీ రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులు ముద్దసాని సహెూదరు రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ విభజనతో జిల్లా తన రాజకీయ చారిత్రక అస్తిత్వాన్ని కోల్పోయిందని, వరంగల్ హనుమకొండ జిల్లాలను కలిపి వరంగల్ జిల్లా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ సదానందం మాట్లాడుతూ వరంగల్ నగరమంతా ఒకే జిల్లాలో ఉండాలని, వరంగల్ పేరు శతాబ్దాల తరబడి వారసత్వ చిహ్నం దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ మేయర్



డాక్టర్ టి రాజేశ్వరరావు మాట్లాడుతూ మామునూరు ఎయిర్పోర్టు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు వరంగల్ పారిశ్రామిక అభివద్ధికి ఉపాధి కల్పనకు వరంగల్ కేంద్రంగా ఉంటే విద్య వైద్యానికి నైపుణ్య మానవ వనరులకు సేవా రంగానికి హనుమకొండ ప్రాంతం నిలయం అవుతుందని ఈ రెండు ప్రాంతాలు కలిస్తేనే పరస్పర పూరకంగా అభివద్ధి చందగలవని అభిప్రాయపడ్డారు.

వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా చేయాలని, నగర మాస్టర్ ప్లాన్ పై పౌరులకు అవగాహన కల్పించాలని, భూగర్భ డ్రైనేజీ మామునూరు ఎయిర్పోర్ట్ కాజీపేట జంక్షన్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో దాసరి కష్ణారెడ్డి ప్రొఫెసర్ విజయబాబు, ప్రొఫెసర్ రామిరెడ్డి, ప్రొఫెసర్ సారంగపాణి, వి బాబురావు, పురుషోత్తం, సోమ రామమూర్తి ,మండల పరిసరాలు, కవి సిరాజ్, జోగు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 12వ స్టోర్ ప్రారంభించిన నేషనల్ మార్ట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణలో ప్రముఖ రీటైల్ చైన్లలో ఒకటైన నేషనల్ మార్ట్ తన 12వ స్టోర్‌ను శనివారం హన్మకొండలో ప్రారంభించింది. ఈ కొత్త స్టోర్ 40 వేల చదరపు అడుగుల్లో విస్తరించింది. ఇది వరంగల్ జిల్లా, ఇతర ప్రాంతాల ప్రజలకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు నేషనల్ మార్ట్ నిబద్ధతకు ఇది నిదర్శనం. ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రిటైల్ రంగం వద్ధి, స్థానిక ఆర్థిక వ్యవస్థపై దాని సానుకూల ప్రభావంపై తన ఆలోచనలను పంచుకున్నారు. "హన్మకొండలో నేషనల్ మార్ట్ 12వ స్టోర్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఇది నేషనల్ మార్ట్ కు ఒక ముఖ్యమైన మైలురాయి మాత్రమే కాదు, తెలంగాణలో పెరుగుతున్న రిటైల్ ల్యాండ్ స్కేప్ కు ప్రతిబింబం. నేషనల్ మార్ట్ లాంటి రిటైల్ స్టోర్ల విస్తరణ స్థానిక ఉపాధిని పెంచుతుంది, ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది, మన పౌరులకు సౌలభ్యాన్ని తెస్తుంది. నేషనల్ మార్ట్ లో కొనసాగుతున్న విజయానికి నేను వారిని అభినందిస్తున్నాను. రాబోయే సంవత్సరాల్లో వారు ఇంకా గొప్ప విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ సందర్భంగా నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యశ్ అగర్వాల్ మాట్లాడుతూ "హన్మకొండలో ఈ కొత్త స్టోర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. మా ప్రధాన లక్ష్యం షాపింగ్ ను సులభతరం, సరసమైనదిగా చేయడం, ఒకేచోట విస్తతమైన ఉత్పత్తులను అందించడం. మా కస్టమర్లు తమ బడ్జెట్‌కు తగిన ధరల వద్ద వారికి అవసరమైన అన్నింటినీ కనుగొనాలని మేము కోరుకుంటున్నాము" అని తెలిపారు.కిరాణా సరుకులు, గహావసరాలు, ఇంకా మరెన్నో సహా వివిధ రకాల ఉత్పత్తులను ఒకేచోట అందించడం ద్వారా ప్రతి దుకాణదారుడికి ఏదో ఒకటి ఉందని నిర్ధారించడంలో నేషనల్ మార్ట్ గర్వపడుతుంది. నేషనల్ మార్ట్ స్టైల్ మార్ట్ కింద తన ఫ్యాషన్ శ్రేణి కోసం షాప్-ఇన్-షాప్‌ను ప్రవేశపెట్టింది. ఇక్కడ ఇది పురుషులు, మహిళలు, పిల్లల కోసం సరసమైన ధరలో విస్తత శ్రేణి దుస్తులను అందిస్తుంది.

హన్మకొండలో ఈ కొత్త స్టోర్ బ్రాండ్ విస్తరణను సూచిస్తుంది తెలియజేశారు ఈ కార్యక్రమాలో జీడబ్ల్యుఎంసీ మేయర్ గుండు సుధారాణి, 50వ డివిజన్ కార్పొరేటర్ ఎస్.కవితాకిషన్, పెద్దలు, వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలల్లో ఘనంగా గణిత దినోత్సవం





నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట (జాగీర్), దర్గా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతినీ పురస్కరించుకొని అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ .యం.యం.స్వామి అధ్యక్షతన శనివారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు గణితాన్ని భయపడకుండా,సులువుగా తీసుకొని నేర్చుకుంటే సులభంగా అర్థం అవుతుందని,గణిత నైపుణ్యాలలో రాణించినవారు అన్ని సబ్జెక్టులలో రాణిస్తారన్నారు. విద్యార్థులు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థులు తయారుచేసిన గణిత ఎగ్జిబిట్స్ ను తిలకించి, విద్యార్థులను ప్రోత్సహించి, పాఠశాల అభివద్ధికి కషి చేస్తున్న ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను అభినందించారు.తదుపరి ఎగ్జిబిట్స్ లో రాణించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సమావేశానికి గణిత అష్టవదాని డా.అడ్లూరి నరసింహమూర్తి,పూర్వ కరీంనగర్ డీఈవో.యస్.రామేశ్వర్ రాజు లు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణిత మెలకువలను తెలియజేస్తూ, నిత్యజీవితంలో మనం చేసే పనుల్లో గణితము ఉందని, వాటి ప్రక్రియలను మనకు తెలియకుండానే వాడుతున్నామని,వాటిని గుర్తించి విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తే ఎంతో రాణిస్తారన్నారు. ఈ సమావేశంలో ఏఎమ్ఓ శ్రీనివాసరెడ్డి, డీఎస్ఓ శ్రీనివాస స్వామి, హనుమకొండ జిల్లా గణిత ఫోరం అధ్యక్షులు తౌటం.భాస్కర్, పూర్వవిద్యార్థి కవి, రచయిత యస్. రాజమోహన్,పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కె.శ్రీనివాస్, కాజీపేట మండలం గణిత ఫోరం అధ్యక్షులు బి.సతీష్ పాల్, గణిత ఉపాధ్యాయుడు ఎస్.రాజు,యుపిఎస్. ప్రధానో పాధ్యాయులు మగ్బుల్ హుస్సేన్ ఉపాధ్యాయులు యం. సుమలత,బి.సునీత,టి. రాంగోపాల్,వేణుగోపాల్ రెడ్డి,ఎస్.రాహుల్ , విద్యార్థులు పాల్గొన్నారు.

వేలేరు : జెడ్పిహెచెస్ ఎర్రబెల్లిలో డిసెంబర్ 22 శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా మ్యాథమెటిక్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్లాస్ వైస్ జికె, క్విజ్, ఉపన్యాస పోటీలు, టి ఎల్ ఎం ప్రదర్శన పోటీలతోపాటు ప్రదర్శన చేసి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.



విజేతలకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి సమ్మయ్య, పి అమిత, ఎం చక్రపాణి, ఏ.కవిత, జి కోటేశ్వరరావు, వి రవికుమార్, రమేష్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసినారు.

శాయంపేట : గణిత శాస్త్రాన్ని జీవితానికి అనువదించిన గొప్ప మేధావి శ్రీనివాస రామానుజన్ అని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి. రేవతి అన్నారు. మండల కేంద్రంలోని ఎం జె బిపి గురుకుల పాఠశాలలో శనివారం మ్యాథమెటిక్స్ డే ను పురస్కరించుకొని గణిత శాస్త్ర విభాగానికి చెందిన ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ రేవతి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచానికి తన మేధో సంపత్తితో ఎన్నో సిద్ధాంతాలను కనిపెట్టి, ప్రస్తుతం మనకు ఉపయోగపడేలా చేసిన గొప్ప మేధావి అని కొనియాడారు. గణితం అనగానే విద్యార్థులు భయపడతారని, గణిత సూత్రాలను సులభంగా నేర్చుకొని అందులో ఉత్తమమైన ప్రదర్శన ఇవ్వవచ్చని అన్నారు. శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని గణితంలో ప్రతి ఒక్కరు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర విభాగం ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ఆరేపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ దుర్గాల రాజు ఇంట్లో శనివారం అయ్యప్ప స్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. హరిహర క్షేత్రం ప్రధాన అర్చకులు పద్మనాభస్వామి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహానికి పంచామతాలతో, వివిధ రకాల పుష్పాలతో అభిషేకము నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భజనలతో, అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి స్వామి ఆలయ చైర్మన్ సామల బిక్షపతి, గ్రామ పెద్దలు జిన్నా శ్రీనివాస్‌రెడ్డి, తిప్పారపు ప్రభాకర్, మోర్తాల రాజేశ్వరరావు, హరీష్, కందగట్ల రమేష్, బొల్లపల్లి సదానందం, గట్టు కిషన్, మార్త సుమన్, గోరంట్ల ప్రశాంత్, బాసని మల్లికార్జున్, బాలకష్ణ, తిప్పారపు రాజు, రవీంద్ర చారి, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల ఇరుముడి దారణ



ఆత్మకూరు : మండల కేంద్రంలోని పంచకుట మహాదేవ స్వామి ఆలయంలో శనివారం మండల కేంద్రంతో పాటు మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు ఇరుముడి దారణ చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం శబరిమల యాత్రకు తరలి వెళ్లారు.

టిజిఓ రాష్ట్ర కమిటీలోకి జిల్లా అధికారులు

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ నాంపల్లి లోని టిజిఓ భవన్‌లో జరిగింది. సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురు గెజిటెడ్ అధికారులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్‌అండ్‌బి శాఖకు చెందిన డిప్యూటీ ఈ ఈ కిరణ్ కుమార్ గౌడ్, పబ్లిసిటీ సెక్రటరీగా ఇంటర్మీడియెట్ విద్య ప్రిన్సిపాల్ ఆస్నాల శ్రీనివాస్, ఆఫీస్ సెక్రటరీగాఐఅండ్‌పిఆర్ కు చెందిన కిరణ్మయి, కల్చర ల్ సెక్రటరీగా మెడికల్, హెల్త్ శాఖకు చెందిన కోల రాజేష్ కుమార్ కార్యవర్గ సభ్య లుగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు టి జి ఓ సంఘానికి బలోపేతానికి కృషిచేయాలని రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రతి కార్యవర్గ సభ్యునికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాసరి మురళీధర్ రెడ్డి , హనుమకొండ జిల్లా డాక్టర్ ప్రవీణ్ కుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణి కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి తదితర నాయకులు అభినందనలు తెలిపారు .

నూతనంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనవారు తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నడికూడవాసికి లైబ్రరీ సైన్స్‌లో డాక్టరేట్

నవతెలంగాణ-నడికూడ



మండల కేంద్రానికిచెందిన ఎలగందుల రమేష్ గ్రంథాలయ శాస్త్రంలో క్వాలిటీ ఆఫ్ వర్క్ లైఫ్ లైబ్రరీ ప్రొఫెషనల్ ఇన్ సెలెక్టెడ్ అటానమస్ ఇంజనీరింగ్ కాలేజ్ లైబ్రరీస్ ఇన్ హైదరాబాద్ రీజియన్ అనే అంశంపై డాక్టర్ ఎం.అంజయ్య పర్యవేక్షణలో చేసిన పిహెచ్ డి పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. (రిటైర్డ్ హెడ్మాస్టర్) కుప్పం ద్రవిడియన్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. లైబ్రేరియన్ గా 25 సంవత్సరాల అనుభవం గల రమేష్ ప్రస్తుతము హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో గ్రంథ పాలకునిగా పనిచేస్తున్నాడు. గత 25 ఏళ్లలో పలు జాతీయ అంతర్జాతీయ సెమినార్లలో పా ల్గొని పలు ప్రశంస పత్రాలను అందుకున్నారు. గ్రంథాలయ శాస్త్రానికి చేసిన సేవ కు గాను ఇటీవల మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ ద్వారా ఉత్తమ గ్రంథపాలకునిగా అవార్డు అందుకున్నారు. డాక్టరేట్ పట్టా పొందిన రమేష్ నడికుడ గ్రామంలో ఎస్ఎస్సి వరకు విద్యను అభ్యసించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలొ డిగ్రీ, పీజి పూర్తిచేశారు. డాక్టరేట్ సాధించిన రమేష్ ను గ్రామస్తులు అభినందించారు.

ఎన్ఐటి వరంగల్లో మ్యాథమెటికల్ ఫౌండేషన్ ఫర్ అర్రే సిగ్నల్ ప్రాసెసింగ్ అండ్ ఇట్స్ అప్లికేషన్ పై జియాన్ కోర్సు ప్రారంభం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఎన్ఐటి వరంగల్ 2024 డిసెంబర్ 20 నుండి 29 వరకు నిర్వహించనున్న మ్యాథమెటికల్ ఫౌండేషన్స్ ఫర్‌అర్రేసిగ్నల్ ప్రాసెసింగ్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ పై జియాన్ కోర్సును శనివారం ప్రారంభించారు. ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ సిహెచ్ వి.రామారావు, ప్రొఫెసర్ ఇజ్రాయెల్ కోహెన్, ఫ్యాకల్టీఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్, టెక్నియ న్ ఇజ్రాయెల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇజ్రాయెల్, ఉపన్యాసాలు అందిస్తారు. ఈ జియాన్ కోర్సు కోసం, వివిధ సంస్థల నుండి పీజీ విద్యార్థులు, పీహెచ్డీ స్కాలర్లు, ఫ్యాకల్టీసభ్యుల, శాస్త్రవేత్తలతో సహామొత్తం 45 మంది పాల్గొంటున్నారు. కోర్సు ప్రారంభ సెషన్‌లో, ప్రొఫెసర్ సిహెచ్ వి రామారావు కోర్సు ప్లాన్ ను వివరించారు. విభాగాధిపతి, ప్రొఫెసర్ డి.వకుల విభాగాధిపతులు సాధించిన విజ యాలను సభికులకు పరిచయం చేశారు. ఎన్ఐటి వరంగల్‌లోని జియాన్ ప్రోగ్రామ్‌ల ఇన్‌ఛార్జ్ డైరెక్టర్, డీన్ (ఐఆర్ఏఏ), స్థానిక కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాస రావు ప్రసంగిస్తూ సంస్థ సాధించిన విజయాలను తెలిపారు. ప్రొఫెసర్ ఇజ్రాయెల్ కోహెన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి ప్లాట్‌ఫారమ్‌లు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా క్రాస్ డిసిప్లినరీ లెర్నింగ్, ఇన్నోవేషన్‌లను ప్రోత్సహిస్తాయి అన్నారు. ఈ కోర్సులో పాల్గొనేవారికి గొప్ప అభ్యాస అనుభవం రావాలని కోరినారు.

24న అంపశయ్య నవీన్ గ్రంథాల ఆవిష్కరణ సభ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రముఖ నవలా రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ 84వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 24న హన్మకొండ నయింనగర్ లోని వాగ్దేవి డిగ్రీ అండ్ పిజి కళాశాల సెమినార్ హాల్ లో ప్రముఖ సాహితీవేత్త గిరిజా మనోహర బాబు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో రెండు గ్రంథాలను ఆవిష్కరించనున్నారని అంపశయ్య నవీన్ లిటరరీ ట్రస్ట్ కార్యదర్శి డి.స్వప్న శనివారం తెలిపారు.

ల్యాదళ్లఓ చల్లా పరామర్శ

నవతెలంగాణ-దామెర

దామెర మండలం ల్యాదేళ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపీటీసీ కన్నెబోయిన రమేష్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శనివారము పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నార్ను.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జాకీర్ ఆలీ, మాజీ ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి, గరిగే కష్ణమూర్తి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిజిఓ సెంట్రల్ కమిటీ ప్రచార కార్యదర్శిగా అస్నాల శ్రీనివాస్

నవతెలంగాణ-ధర్మసాగర్



హన్మకొండ జిల్లా ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న అస్నాల శ్రీనివాస్ కేంద్రకార్యవర్గంలో ప్రచార కార్యదర్శిగా ఎన్నికయ్యారుని ఆ సంఘం అధ్యక్షులు ఏ ఊరి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆస్నాల శ్రీనివాస్ మేధో ప్రతిభతో ,ప్రసంగాలతో ,చైతన్యయాత్ర సదస్సులతో ,వ్యాసాలతో క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.వత్తి నిబద్ధత సామాజిక భాధ్యతతో ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఉద్యోగుల సంక్షేమం ఇమిడి ఉందని నమ్మి పని చేస్తున్న అస్నాల శ్రీనివాస్ కు ప్రతిష్టాత్మకమ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నిర్వహించిన ఎన్నికల్లో సెంట్రల్ ప్రచార కార్యదర్శిగా నియమించడం పట్ల పలు సంఘాల నేతలు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు వస్కుల శ్రీనివాస్,హరగోపాల్, అజం,గణేష్,గ్రంథ పాలకుల సంఘం నేతలు బాలునాయక్ సుధీర్ కుమార్,పలు ఉద్యోగ సంఘాల నేతలు అభినందనలు తెలియచేసారు.అనంతరం ఆసనాల శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు గెలుపు సహకరించి, రాష్ట్రనేతగా సెంట్రల్ ప్రచార కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ప్రత్యక్షంగాను పరోక్షంగా సహకరించిన టీజీఓ సంఘలకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
9
వరంగల్
ఆదివారం డిసెంబర్ 22, 2024
www.navatelangana.com

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత..

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల కేంద్రానికి చెందిన ఎదురుబోయిన వీరేంద్రనాథ్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ, మండల యూత్ నాయకులు వనపర్తి శోభన్, కందిక ప్రవీణ్, మండల నాయకులు జోరు వీరయ్య, మెంతుల రమేష్, చెవ్వ వెంకటేశ్వర్లు, హంస భద్రయ్య, నారాయణరెడ్డి, బొబ్బ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'ఇందిర మహిళా శక్తి' పథకం ద్వారా నిరుపేద, నిరుద్యోగ, అర్హత కలిగిన, శిక్షణ పొందిన మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని సంబంధిత అధికారులు చెప్తున్నారు. ఈ రఖాస్తు చేసుకోవడం కోసం tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 16 నుండి ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకొని ఆ తరువాత జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ కార్యాలయంలో అప్లికేషన్ సెట్ అందజేయాలి.



లబ్ధిదారులకు కావల్సిన అర్హతలు

కేవలం నిరుపేద మైనారిటీ మహిళలు అనగా ముస్లింలు, సిక్కులు, బుద్ధిష్టులు, జైనులు, పార్సీలు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి. లేనిబడల ఆదాయ సర్టిఫికేట్ సమర్పించాలి. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5లక్షలు, అర్బన్ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగి ఉండాలి. వయస్సు 18 నుంచి 55 ఏళ్ల లోపు ఆధార్ కార్డు లేదా ఓటర్ ఐడి ప్రకారం ఉండాలి. నివాస ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఇవ్వబడుతుంది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థి ప్రభుత్వం గుర్తించినటువంటి సంస్థల ద్వారా కుట్టు మిషన్‌ను శిక్షణ పొంది ఉండాలి. శిక్షణ పొందిన సర్టిఫికేట్ జతపరచాలి. కనీస విద్యార్హత 5వ తరగతి. గత ఐదు సంవత్సరాలలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి ఎలాంటి ఆర్థిక అసిస్టెన్స్ పొందనట్టు సెల్ఫ్ డిక్లరేషన్ సమర్పించాలి.

మైనార్టీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ దివ్యాంగుల రాష్ట్ర నాయకులు అజీమ్



వరంగల్ జిల్లాలోనీ ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధిష్, జైన మతాలకు చెందిన అర్హత గల నిరు పేద మహిళలు దరఖాస్తులు చేసుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు మరింత అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టారు. అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకొని తద్వారా ఉపాధి పొందాలి.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు..

గణిత శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ గణిత శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ బి.అపర్ణ, సీనియర్ అధ్యాపకులు భద్రుద్దిన్‌లు అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల లో శనివారం ముందస్తుగా గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థినులు ఉదయం ప్రార్థన సమయంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.













సంగెం:

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ 137వ జయంతిని పురస్కరించుకొని 42వ డివిజన్‌లో గల అరవింద పబ్లిక్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కరస్పాండెంట్ పంచకం నర్సయ్య విద్యార్థులు తయారు చేసిన గణిత ఎగ్జిబిట్స్ ను ఉపాధ్యాయ బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజు డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఎగ్జిబిట్స్ తయారుచేసిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించి, బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు ఎ.నర్మద, కె.దివ్యశ్రీ, యాస్మీన్, కె.రజిత, ఎ.సుష్మిత, సిమ్రాన్, స్పందన, జె స్వప్న, ఆఫ్రీన్, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ:

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి వేడుకలు, జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని శనివారం పలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. లేబర్ కాలనీలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్‌లో కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తమిళనాడులో జన్మించిన శ్రీనివాస రామానుజన్ 20వ శతాబ్దంలో ప్రపంచ ఖ్యాతిగాంచిన గొప్ప గణిత శాస్త్ర మేధావులలో ఒకరన్నారు. గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, రిజ్వాన, అనూష, రత్నం, నాగరాజు పాల్గొన్నారు.

ఓయాసిస్ పాఠశాలలో..

దేశాయిపేటలోని ఒయాసిస్ పాఠశాలలో శనివారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేయూ ప్రొఫెసర్ డాక్టర్ రాజ్ కుమార్, ఓయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జన్ను పరంజ్యోతిలు మాట్లాడుతూ గణిత మేధావి రామానుజన్ చిన్నవయసులోనే అసాధారణ ప్రతిభ కనబరిచి ఐలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించిన గొప్ప మేధావి అని అన్నారు.

నెక్కొండ:

నెక్కొండ మండలం అప్పలరావుపేట, నెక్కొండ, రెడ్లవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈనెల 22న ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ముందుగా పాఠశాలలో గణిత దినోత్సవం జరిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యజీవితంలో గణిత ఆవశ్యకతను వివరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, గీత , దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట:

జాతీయ గణిత దినోత్సవ వేడుకలకు ను అరబిందో, ఆల్ఫోర్స్ పాఠశాల నిర్వహకులు ముందస్తుగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు గణిత శాస్త్రం చాలా ముఖ్యమైనదని, గణిత శాస్త్రం ద్వారా వివిధ పోటీ పరీక్షలలో విజయాన్ని చాలా సులభంగా సాధించగలిగే అవకాశం ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి సాధన చేసి, పట్టు సాధించి, విజయావకాశాలను మెరుగుపరచుకొని సమాజంలో అగ్రగామిగా కొనసాగాలన్నారు ఆల్ఫోర్స్ పాఠశాలలో జరిగినకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. వర్ధన్నపేట అరబిందో పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం ప్రిన్సిపాల్‌లు గణిత దినోత్సవ ప్రత్యేకతలు వివరించారు. ఈకార్యక్రమంలో ఎజీఎం పద్మాకర్, కో-ఆర్డినేటర్ శివ, ప్రిన్సిపాల్ దిలీప్ సింగ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబెల్లి:

మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ దాసు శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన గణిత శాస్త్రానికి చేసిన సేవలు మరువలేవని, చిన్నతనంలోనే గణిత సిద్ధాంతాలు, ప్రవచనాలు, గ్రంథాలు రచించారని ఆయన నేటి విద్యార్థులకు ఆదర్శమన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు అజయ్ బాబు, సాంబమూర్తి, రాజేందర్, రాజా సాహెబ్, సునీల్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-పర్వతగిరి



పౌష్టిక ఆహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకటరమణారెడ్డి అన్నారు. పర్వతగిరి మండల కేంద్రం లోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యతను గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ఉపాధ్యాయులు తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిపా పాటవాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితాదేవి, రామస్వామి, ప్రసాద్, కిషన్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండల కేంద్రంలోని చర్చిలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో తాహసిల్దార్ రాజ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో చర్చి పాస్టర్ ఆశీర్వాదం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

జీసస్ గాస్పల్ బాప్టిస్ట్ చర్చిలో.. క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని జీసస్ గాస్పల్ బాప్టిస్ట్ చర్చిలో గవర్నమెంట్ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. చర్చి పాస్టర్ మత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లబెల్లి ఎమ్మార్వో ముప్పు కృష్ణ, ఎంపీడీవో నరసింహమూర్తిలు హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ పాస్టర్ కె.రూబెన్, జి.మహేందర్, ఎస్.ఆహారోన్, శ్రీనివాస్, సురేష్‌పాల్, సాల్మన్ పాల్, సీమోన్ తదితరులు పాల్గొన్నారు.



సహజ సిద్ధమైన ఆహారం.. అమృతంతో సమానం

మండల విద్యాశాఖ అధికారిని డి.శ్రీదేవి



నవతెలంగాణ-ఖానాపురం

ఆహారమంతా కలుషితమవుతున్న ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు సహజ సిద్ధమైన ఆహారం అందించడం అమృతంతో సమానమని మండల విద్యాశాఖ అధికారిని డి.శ్రీదేవి అన్నారు. ఈసందర్భంగా వారు శనివారం అశోక్‌నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలలో స్వచ్ఛమైన, సహజమైన ఆహారం విద్యార్థులకు అందించడం చాలా గొప్ప విషయమని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఫాస్ట్ ఫుడ్, జంక్‌ఫుడ్ కు అలవాటై పిల్లలు పిన్న వయసులోనే అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పెరుగుదలకు, ఎదుగుదలకు సహజసిద్ధమైన ఆహారం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలు తీసుకునే ఆహార పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి కలుషిత ఆహారాన్ని, జంక్ ఫుడ్ లాంటి ఆహారాన్ని అందించకుండా వాటికి పిల్లల్ని దూరంగా ఉంచి సహజ సిద్ధంగా ఉండే ఆహారాన్ని అందించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యమే మహాభాగ్యంగా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల్లో సహజసిద్ధమైన ఆహారాన్ని అందించే విధంగా పలు చర్యలు చేపట్టి తెలంగాణ ఆహారోత్సవాలను అమలులోకి తెచ్చిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు బాలాజీ, రజిత, దేవి, సాంబయ్య, రాజునాయక్, జగ్గయ్య, విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రైస్తవుల విశ్వాస ప్రతీకకు క్రిస్టమస్ వేడుకలు

నవతెలంగాణ-నర్సంపేట

క్రైస్తవుల విశ్వాసాలకు క్రిస్టమస్ నిలుస్తుందని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. పట్టణంలోనే సిటిజన్ క్లబ్ లో శనివారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్డీఓ ఉమారాణి అధ్యక్షతన క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రైస్తవులతో సంబరాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్టమస్ వేడుకలను నిర్వహిస్తూ క్రైస్తవుల విశ్వాసాలను గౌరవిస్తుందన్నారు. క్రైస్తవుల సంక్షేమంకై మైనార్టీ శాఖ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. క్రైస్తవులు క్రిస్టమస్ పండుగ నిర్వహించుకొని సంతోషాలను పంచుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాల శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ రాజేష్, మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్, మున్సిపల్ కో-ఆప్షన్ పరికి జ్యోతి, వివిధ చర్చిల పాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



లహరి పబ్లిక్‌స్కూల్‌లో.. గణిత దినోత్సవ వేడుకలు..

నవతెలంగాణ-రాయపర్తి

ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు రామానుజం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు మాచర్ల చేతన్ శ్రీనివాస రామానుజం వేషధారణ వేసి గణిత బోధన చేశారు. ఈసందర్భంగా గణితానికి సంబంధించిన అంశాలు అర్థమయ్యే విధంగా విద్యార్థినిలు కృత్యాలు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం కరెస్పాండెంట్ రవిచందర్ మాట్లాడుతూ గణిత శాస్త్రంపై విద్యార్థులకు మక్కువ కలిగేలా ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని తెలిపారు. గణిత శాస్త్రంలో రాణిస్తే విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు అందుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో ప్రదానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు సజిత, స్వాతి, భాగ్యలక్ష్మి, స్రవంతి, అనురాధ, అన్నపూర్ణ, జ్యోతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

కోటలో.. ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఖిలా వరంగల్ కోట శిల్పాలలో శనివారం ప్రపంచ ప్రథమ ధ్యాన దినోత్సవ వేడుకలను పార్ట్ ఆఫ్ లివింగ్ ఉపాధ్యాయురాలు శోభ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ ధ్యానం చేయడం వలన కలిగే లాభాలను మానసిక ప్రశాంతతను వివరించారు. ప్రతిఒక్కరూ రోజుకు కనీసం పది నిమిషాలు ధ్యానం చేయడం వలన ప్రశాంతత ఉంటుందనిన్నారు. ఆరోగ్యానికి ఐశ్వర్యం ఆస్తి ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా ముఖ్యమని అందరూ ధ్యానాన్ని పాటించడం వల్ల జీవితంలో ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కోవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో సంగరబోయిన చందర్, బోలుగొడ్డు శ్రీనివాస్, అరుణ్, ప్రతాప్, అమత్, గోపాలకృష్ణ, కల్పన, శేషాద్రి, నళిని, ప్రియా, గోపిక, రంజిత్‌లు పాల్గొన్నారు.





అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ప్రాజెక్టు పరిధిలోని వర్ధన్నపేట ఐసీడీఎస్ కేంద్రంలో ఐటిసి, ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా సహకారంతో ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు అయోడిన్ లోపం, రుగ్మతలు, పౌష్టికాహారము యొక్క ఆవశ్యకత పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీడబ్ల్యూవో రాజమణి మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కౌమార బాలబాలికలు అనేక రుగ్మతలు ఎదుర్కుంటున్నారన్నారు. మన పెరటి తోటలో సీజనల్‌గా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా తినాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కేఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనూష అంగన్‌వాడీ కార్యకర్తలకు అయోడిన్ ఉప్పు లోపం వల్ల, థైరాయిడ్, గాయిటర్ లాంటి వ్యాధులు వస్తాయని కావున గర్భిణీ స్త్రీ ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని సూచనలు అందించారు. ప్రతి తల్లి తను ఆరోగ్యంగా ఉంటూ కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలని కోరారు. బాలింత స్త్రీలు తీసుకునే ఆహారం పైనే బిడ్డకు ఇచ్చే పాలు ఆధారపడి ఉంటాయన్నారు. ఈసమావేశంలో సీడీపీవో డేబోర, కేఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనూష, పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ కార్తీక్, గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజషన్ జిల్లా కో-ఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, వర్ధన్నపేట ఓఆర్ డబ్ల్యూ పంజా నరేష్, గీసుకొండ ఓఆర్ డబ్ల్యూ శివ , సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌లు పలువురు పాల్గొన్నారు.

విత్తన అభివృద్ధి పంటలకు సహకారం అందించాలి



నవతెలంగాణ-పర్వతగిరి

విత్తన అభివృద్ధి పంటల కోసం సహకారం అందించాలని రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డిని శనివారం కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమింపబడిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డికి ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పర్వతగిరి మండలంలో రైతులు పండించే పంటల వివరాలు, భూముల గురించి వారు చైర్మన్‌కు వివరించారు.అలాగే మండలంలో విత్తన అభివృద్ధి పంటల కోసం సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు భాస్కర్‌నాయక్, మోహన్ నాయక్ రవి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎనుమాముల వ్యవసాయమార్కెట్‌లోని మన అగ్రిటెక్ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపకులు పాశికంటి నాగజ్యోతి రమేష్ దంపతుల ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మన అగ్రిటెక్ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన అయ్యప్ప స్వాములు భక్తుల అయ్యప్ప నామస్మరణతో ఎనుమాముల పరివాహక ప్రాంతం మారు మోగింది. ఈసందర్భంగా మన అగ్రిటెక్ సీఈఓ పాశికంటి రమేష్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పాడిపంటలు సమృద్ధిగా పొందాలని ఆకాంక్షించారు. రైతులకు సేవ చేసే అవకాశం కల్పించాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. ఈకార్యక్రమానికి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల, తదితరులు హాజరయ్యారు.

ధ్యానం ఒక మానసిక సత్ప్రవర్తన

పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ పూజ



నవతెలంగాణ-వరంగల్

ధ్యానం ఒక మానసిక ప్రవర్తన అని పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ పూజ అన్నారు. వరంగల్ జిల్లా మామునూర్ పోలీస్ శిక్షణ కళాశాలలో డిసెంబర్ 21 ప్రపంచ మొదటి యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వరంగల్ శాఖ యోగా గురువులు శోభ, రాధిక, రాజేష్, ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యోగ సాధకుడు ప్రతీకార, యోచన బుద్ధి నుంచి అమితమైన విశ్రాంతి, స్పృహను పొందడమే ధ్యానం అంటారు. యోగ పురాతన కాలం నుంచి సాధన చేస్తున్నారు. అలాగే దీనిని మత సంప్రదాయాలకతీతంగా కూడా సాధన చేస్తున్నారని, విస్తృత శ్రేణి ఆధ్యాత్మిక, మన స్తత్వభౌతిక సాధనలు విభిన్నధ్యాన సత్ప్రవర్తనలుగా ఉంటాయన్నారు. వీటి ద్వారా అత్యుత్తమ చైతన్య స్థితిని పొందడం మొదలుకొని అత్యధిక ఏకాగ్రత, సృజనాత్మకత, సాధారణంగా ఒక విశ్రాంత, ప్రశాంతమైన మనస్సును పొందడం వంటి లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ రమేష్, భిక్షపతి, ఆర్ఐ నవీన్, మహేష్, సీఎల్ఐ సత్యనారాయణ, నరేష్, ఆర్ఎస్ఐ రాజేష్, నందకిషోర్, యుగేంధర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.